# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 17, 2015

**TUESDAY, THE 17th MARCH, 2015**

14వ శాసన సభ 4 వ సమావేశం, వాల్యూం-7 నంబరు-2

**14TH L.A. IV – SESSION, VOL- 7 NO.-2**

శక సంవత్సరం-1936, ఫాల్గుణ -27

**27- Phalguna, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(నాల్గవ సమావేశము : ఏడవ రోజు )**

**మంగళవారం, మార్చి 17, 2015**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం–తిరస్కృతి<br>(అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలు మరియు వారి సమస్యలపై) | ..... | 5 |
| 3. | సభా కార్యక్రమం | .... | 5–10 |
| 4. | సభా సమక్షములో ఉంచిన పత్రములు | ..... | 11 |
| 5. | సభా కార్యక్రమం | ..... | 11–16 |
| 6. | డా.దగ్గుపాటి రామనాయుడిగారి సంతాప తీర్మానం | ..... | 17 |
| 7. | 344 నిబంధనపై చర్చ | ..... | 18 –63 |
| 8. | సభా వాయిదా | ..... | 63 |

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**
**హైదరాబాద్**
**మంగళవారం 17వ తేది, మార్చి 2015**

* * *

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

**మిస్టర్ స్పీకర్:**

**ఈనాటి వాయిదా తీర్మానం:**

**అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలు మరియు వారి సమస్యలపై శ్రీమతి ఆర్.కె.రోజా మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.**

శ్రీమతి ఆర్.కె.రోజా: అధ్యక్షా, మహిళలపై ఇంత చిన్న చూపైతే ఎట్లా?

**(ఆ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి, యస్.అమర్‌నాథ రెడ్డి, కె.నారాయణస్వామి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీమతి ఉప్పులేటి కల్పన, శ్రీమతి వి.కళావతి, సర్వశ్రీ కె.గోవర్ధన్ రెడ్డి, జి.జయరామ్, వై.ఐజయ్య తదితులు వారి స్థానాల్లో నుంచి పోడియం వద్దకు వచ్చి "అంగన్‌వాడీ కార్యకర్తల మరియు సహాయకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి" అని వ్రాసిన ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేయసాగారు)**

శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి(చంద్రగిరి): అధ్యక్షా, అంగన్‌వాడీ కార్యకర్తలను జైళ్లో ఉంచారు. చాలా అన్యాయం సార్.

మిస్టర్ స్పీకర్: అంగన్‌వాడీ కార్యకర్తల మరియు సహాయకుల సమస్యలపైన నోటీస్ ఇవ్వండి. ఆ తరువాత అజెండాలో చేరుద్దాం. చర్చకు అవకాశం ఉంటుంది. బడ్జెట్‌పైన జరిగే చర్చ సందర్భంగా అదే అంశంపైన మీరు మాట్లాడొచ్చు. అవకాశం ఉంది. నేను అప్పుడు చెప్పాను, ఇప్పుడు చెబుతున్నాను. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. సభ సజావుగా జరిగేందుకు సహకరించండి.

శ్రీమతి ఆర్.కె.రోజా(నగరి): అధ్యక్షా, సమస్యలను చెప్పుకోవడానికి మహిళలొస్తే, వారిని జైలుకు పంపిస్తారా? ఎంత అన్యాయం సార్. మహిళలను రాత్రి సమయంలో అరెస్ట్ చేసి రాత్రంతా అక్కడే ఉంచారు.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి(చంద్రగిరి): అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు వచ్చి జీతం పెంచమని ప్రభుత్వాన్ని అడిగితే జైలుకు పంపుతారా, సార్?

**(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)**

మిస్టర్ స్పీకర్: నోటీస్ ఇవ్వండి. అజెండాలో చేర్చడం జరుగుతుంది. తప్పకుండా అంశం చర్చకు రావడానికి వీలుంటుంది. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

**("అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి, మహిళలపై దాడులు నశించాలి, మహిళా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి, మహిళా *** చంద్రబాబు" అంటూ నినాదాలు పోడియం వద్ద నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత కొనసాగింపు)**

(సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఒకసారి వాయిదా తీర్మానం తిరస్కరించబడినప్పుడు చర్చకు అవకాశం లేదు. ఆ విషయం మీకు కూడా తెలుసు. కావాలంటే, మీరు అదే అంశం పైన నోటీస్ ఇవ్వండి. ఆ విషయం చెప్పినప్పటికి మీరు ఎటువంటి నోటీస్ ఇవ్వలేదు. బడ్జెట్‌కు సంబంధించిన చర్చ సందర్భంగా మీరు మహిళల సమస్యలపైన, అంగన్‌వాడీ కార్యకర్తలపైన, డ్వాక్రా సంఘాలపైన మాట్లాడండి. మీకు అవకాశం ఇస్తాను.

దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. సభ సజావుగా జరగడానికి సహకరించండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

MR SPEAKER: The House is adjourned for 10 minutes.

**(Then the House adjourned at 9.05 a.m.)**

**( స్వల్ప విరామానంతరం సభ తిరిగి 9.27నిమిషాలకు ప్రారంభమైనది**

---

*** Expunged as ordered by the Chair

**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)**

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మరికొందరు సభ్యులు తమతమ స్థానాల నుండి లేచి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలపట్ల చాలా నిర్లక్ష్యధోరణి వహిస్తోంది, ఇది చాలా దారుణం సార్ అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి అన్నారు. సార్ అంగన్‌వాడీ కార్యకర్తలను లాకొచ్చి కొట్టారు. టీవీలో కనిపిస్తోంది సార్ అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు ప్రక్కరాష్ట్రాల్లో పెంచారు సార్ అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : దయచేసి వినండి, ఈ సమస్య మీద వాయిదా తీర్మానంపై నోటీసు ఇచ్చారు. రిజెక్ట్ అయ్యింది. ప్రస్తుత అజెండాలో వచ్చే విధంగా నోటీసు ఇవ్వండి. అజెండాలోకి తీసుకుందాం, చర్చిదాం. Please do not waste your time.

(అంగన్‌వాడీ కార్యకర్తలను పోలీసులు చాలా దారుణంగా కొట్టారు సార్ అన్నారు. సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి సార్ ఇది చాలా సీరియస్ ఇష్యూ అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేయాలి అంటూ పోడియం ముందుకు చేరారు. "అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి" "అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి" సంబంధిత మంత్రి గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి సార్ అన్నారు. మంత్రిగారు అంగన్ వాడీ కార్యకర్తలను పిలిపించి మాట్లాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ : లాస్ట్ టైం కూడా అజెండాలోకి తీసుకురమ్మని చెప్పాను. ఇష్యూస్‌లో మీరు ప్రాపర్‌గా రాకపోగా, you are missing other serious issues. మీరు నోటీసు ఇవ్వండి.. ప్లీజ్...

("అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి" "అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి" అంటు పోడియం ముందున్న వైఎస్ఆర్‌సీపీ సభ్యులుచే నినాదాలు కొనసాగింపు)

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి) : అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యతాంశం. గవర్నమెంట్ కూడా దీనిపై సానుకూలంగా ఉంది. రాష్ట్రం విడిపోయిన తరువాత అర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాం. అంగన్‌వాడీ వర్కర్ల సమస్య అనేది ఇప్పుడు ప్రారంభమైనది కాదు. గత పది సంవత్సరాలనుండి ఈ సమస్య ఉంది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయినప్పటినుండి అంగన్‌వాడీ ఉద్యోగులపై సానుకూలంగా ఉన్నారు. దానిపై చర్చ కూడా జరుగుతోంది.

వీలైనంత త్వరగా అంగన్‌వాడీ ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలనే ప్రభుత్వం ఆలోచిస్తుంది. దయచేసి ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వేరే ఫార్మ్‌లో వచ్చి, చర్చిస్తే అంగన్‌వాడీ ఉద్యోగులకు న్యాయం చేయడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే అరగంట సభా సమయం వృథా అయింది. చాలా ముఖ్యమైన సబ్జెక్ట్‌ను చర్చించుకోవలసిన అవసరం ఉంది కాబట్టి సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను. మీద్వారా రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలకూ, అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం తరపున స్పష్టంగా తెలియజేస్తున్నాను. అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల పార్టీ, ప్రభుత్వం చాలా సానుకూలంగా ఉంది. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంది. వీలైనంత త్వరగా చర్చించి, అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు కాబట్టి, దయచేసి ప్రతిపక్ష సభ్యులందరూ కూడా సహకరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Please listen. ఇప్పుడు మంత్రిగారు చెప్పినది దాదాపు హామీతో సమానం. కాబట్టి, ఇప్పటికైనా మీరు కూర్చుని అజెండాను కొనసాగిస్తే బాగుంటుంది. మీ సమయం కూడా వృథా కాకుండా ఉంటుంది. దయచేసి, It is like an assurance, ఇప్పుడు మంత్రిగారు చెప్పినది హామీతో సమానం.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మీరు ఇంకా ముఖ్యమైన విషయాలు చాలా మిస్ అవుతూ ఉంటారు. దయచేసి కూర్చోండి. జగన్మోహన్‌రెడ్డిగారూ దయచేసి మీ సభ్యులను కూర్చోమనండి.. ప్లీజ్. Please go back to your seats.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

No discussion and no comments on this adjournment motion. అది ఉపసంహరించుకొని కూర్చుంటే అజెండాలోకి వెళ్దాం. అంతే తప్పితే.. మంత్రిగారికి ఎందుకు అనుమతి ఇచ్చాను అంటే హామీ ఇచ్చేందుకు మాట్లాడతారని, మీకు అప్పీలు చేస్తారని ఇచ్చాను, తప్పితే no discussion and no comments on your adjournment motion, be clear about it.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారు.

(ప్రతిపక్ష సభ్యులు తమ తమ సీట్లలోకి వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, ఇప్పటికి ఈ ప్రభుత్వం ఏర్పడి....

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ please listen. నేను మీకు చెప్పాను.

(ప్రతిపక్ష సభ్యులు మళ్లీ పోడియంలోకి వచ్చి అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వాళ్ల సమస్యలపై చర్చించాలని, అంగన్‌వాడీల అరెస్ట్‌లను ఖండించాలి అని నినాదాలు చేశారు.)

మంత్రిగారు ప్రభుత్వం తరపున హామీ ఇస్తున్నట్లు చెప్పారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

వాయిదా తీర్మానం మీద చర్చ లేదు. ఒకసారి వాయిదా తీర్మానం తిరస్కరించిన తర్వాత దానిమీద కామెంట్స్, చర్చ ఉండదు. ప్రభుత్వం తరపునుంచి మంత్రిగారు హామీలాంటిది చెప్పారు. కాబట్టి, అజెండాలోకి వెళ్దామంటే We will go ahead.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం, రెండే నిమిషాలు మాట్లాడటానికి ప్రతిపక్ష నాయకునికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

Please go back to your seats. దయచేసి కూర్చోండి. నోటీసు ఇవ్వండి.. Once it is rejected, means it is rejected.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

(గౌరవ మంత్రిగారు శ్రీమతి పీతల సుజాత మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీమతి పీతల సుజాత(చింతలపూడి) : అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలను పెంచడానికి ప్రభుత్వం తరపున సానుకూలంగా ఉన్నామని చెప్పడం జరిగింది. ఎందుకంటే రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రం చాలా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూడా ఇచ్చిన హామీల మేరకు, ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ ఒక్కొక్కటీ నెరవేర్చుకుంటూ గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకు వెళ్తున్నారు. ఈరోజున వాళ్ల సంక్షేమం, క్షేమం ప్రతిపక్ష సభ్యులకు అవసరం లేదా? అంగన్‌వాడీ కార్యకర్తల క్షేమం వీళ్లకి వద్దా? వీళ్లకంతా రాజకీయం చేయడమే కావాలా? మేము అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాము. మా ప్రయత్నాలు మేం చేస్తున్నాము. ఎందుకంటే బడ్జెట్ చాలా తక్కువగా ఉంది. అయినప్పటికీ కూడా దీనిని ఎలా అధిగమించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల మేం సానుకూలంగా ఉన్నామని

చెబుతున్నా కూడా ప్రతిపక్ష సభ్యులు రాజకీయ దురుద్దేశంతో కావాలనే, రోజూ ఏదో ఒక ఇష్యూ పెట్టుకుని అసెంబ్లీని అడ్డుకోవాలని చూస్తున్నారు.

అధ్యక్షా, వీళ్లకేమైనా అంగన్‌వాడీ కార్యకర్తలమీద చిత్తశుద్ధి ఉంటే, వేరే రూపంలో రమ్మనండి. చర్చిద్దాం. అంతేతప్ప, వీళ్లకింకా వేరే పనీ పాటా ఏమీ లేనట్టు ప్రతీరోజూ అసెంబ్లీని అడ్డుకోవటానికి, వీళ్ల రాజకీయ పబ్బం గడుపుకోవటానికే సరిపోతుంది. ప్రతిపక్ష సభ్యులకు పనీపాటా లేకుండా వచ్చి ఈ విధంగా చేస్తున్నారు, ఇదెక్కడి న్యాయం అధ్యక్షా.

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని, అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేయసాగారు)

**MR. SPEAKER: Now the House is adjourned for ten minutes.**

**(Then the House adjourned at 09.36 a.m.)**

…

(స్వల్ప విరామానంతరం ఉదయం గం.10.15 ని.లకు సభ పునఃసమావేశమయింది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**MR.SPEAKER: All the questions are postponed.**

**Papers included in the agenda are deemed to have been placed on the table.**

**PAPERS LAID ON THE TABLE**

"A Copy in each of the Annual Accounts of Visakhapatnam Urban Development Authority for the years 2011-2012 and 2012-2013 as required under Section 24(4) of Andhra Pradesh Urban Area (Development) Act, 1975."

మిస్టర్ స్పీకర్ః జంకె వెంకట్ రెడ్డి గారూ.

(తమ తమ స్థానాల్లో లేచి నిలబడి వున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు అంగన్‌వాడీ సమస్యపై ముందుగా చర్చకు అనుమతించాలి అంటూ సభకు అంతరాయం కలిగించసాగారు)

దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు 'అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి' 'పెంచిన పనిగంటలకు అనుగుణంగా వేతనాలను పెంచాలి' అన్న ప్లకార్డులు సభలో ప్రదర్శించసాగారు)

శ్రీమతి ఆర్.కే.రోజా(నగరి) ః (మైకు లేకుండా) అధ్యక్షా, అంగన్‌వాడీల సమస్యలపై వెంటనే చర్చకు అనుమతించండి. రూల్-344 కింద నోటీసు కూడా ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్ ః మీరు, ఈ ఇష్యూస్ అన్నీ బడ్జెట్‌లో మాట్లాడండి. డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీమతి ఆర్.కే.రోజా(నగరి) ః (మైకు లేకుండా) అధ్యక్షా, అంగన్‌వాడీల సమస్యలపై వెంటనే చర్చకు అనుమతించండి.

మిస్టర్ స్పీకర్ః లేకపోతే నోటిసు అయినా ఇవ్వండి.

శ్రీమతి ఆర్.కే.రోజా(నగరి) ః (మైకు లేకుండా) అధ్యక్షా, రూల్-344 కింద నోటీసు కూడా ఇచ్చాము. రూల్-344 కింద నోటీసును 13వ తారీఖునే ఇచ్చాము.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః (మైకు లేకుండా) అధ్యక్షా, point of order.

MR.SPEAKER: What is your point of order?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః (మైకు లేకుండా) అధ్యక్షా, వాయిదా తీర్మానానికి మీరు అనుమతి ఇవ్వలేదని...

MR.SPEAKER: When once it is rejected, దానిమీద మాట్లాడేందుకు మళ్ళీ అవకాశం లేదు. What is your point of order? The adjournment motion is rejected.

Let's go to zero hour.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులందరూ పోడియంను చుట్టుముట్టి నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలుగజేయసాగారు)

('మహిళా వ్యతిరేక ప్రభుత్వం, డౌన్ డౌన్', ' అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై చర్చ జరగాలి', 'మహిళా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి' వంటి నినాదాలతో సభ మార్మోగసాగింది)

(ప్రభుత్వ ఛీఫ్ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులు గారి కోరిక మేరకు వారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం): అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవం. స్వర్గీయ శ్రీ రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో, ఇదే హైదరాబాద్ నగరంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఆధ్వర్యంలోనే, హైదరాబాద్‌లో శాంతి భద్రతలు ఉన్న రోజుల్లో స్ట్రైక్‌లు చేస్తే, *** సంఘటనను ఆరోజు మనం చూశాం.

('మహిళా వ్యతిరేక ప్రభుత్వం, డౌన్ డౌన్', 'అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై చర్చ జరగాలి', 'మహిళా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి' వంటి నినాదాలతో సభ మార్మోగసాగింది)

ఇదే రోజా గారు, ఆరోజు శ్రీ రాజశేఖర రెడ్డి గారిని సమస్యలు పరిష్కరించమంటే *** కొడతారా? అని ప్రశ్నించిన రోజా గారు, ఈరోజు రాజశేఖరరెడ్డి పార్టీ తరపున మాట్లాడడం కరెక్టు కాదు. (ప్రతిపక్ష సభ్యులచే పెద్ద ఎత్తున నినాదాలు కొనసాగింపు) ముఖ్యమంత్రిగారు సానుకూలంగా ఉన్నారు. ఈ ప్రభుత్వానికి అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేయాలనే తపన, తాపత్రయము ఉంది. వారి సమస్యలను ఈ సభలో చర్చించాలనుకుంటే, దయచేసి ప్రాపర్ ఫామ్‌లో వస్తే, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది. వాళ్ళ సమస్యలను పరిష్కరించడానికి కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

MR.SPEAKER: Kaul and Shakdher Rule is saying that "Adjournment Motions are not normally allowed during Budget Session, as the members have sufficient opportunity to focus the attention of the House to any matter during discussion".

(పోడియంను చుట్టుముట్టిన ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

---

*** Expunged as ordered by the Chair

మీరు జీరో అవర్‌లోకి వెళ్ళండి. సమస్యలను చెప్పండి. Any derogatory comments will be removed from the records. I will go to the records.

(ఈ సందర్భంలో పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభను తీవ్ర అంతరాయం కల్పించసాగారు)

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థికశాఖామంత్రి) : అధ్యక్షా, డ్వాక్రా గ్రూపులకు ఉన్న సమస్యలు సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వానికి ఏ విధమైన అభ్యంతరం లేదని ఇందాక మంత్రి గారు కూడా చెప్పారు. రాజకీయం చేసి సభను స్టాల్ చేయాల్సిన అవసరం లేదు. సభలో రాజకీయం చేసినంత మాత్రానా, సభను స్టాల్ చేయడం ద్వారా ప్రభుత్వం స్పందిస్తుందన్న భ్రమలో ప్రతిపక్షం వారు ఉన్నారు. డ్వాక్రా గ్రూపులలో ఉన్న సమస్యలు ప్రభుత్వానికి తెలుసు. అవి ఫైనాన్స్‌తో ముడిపడి ఉన్నాయి.

(పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'మహిళా వ్యతిరేక ప్రభుత్వం డౌన్, డౌన్', 'అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై చర్చ జరగాలి', 'మహిళా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి' 'జరగాలి, జరగాలి అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై చర్చ జరగాలి' అని పదే పదే నినాదాలు, చేస్తూ, 'అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి', 'పెంచిన పనిగంటలకు అనుగుణంగా వేతనాలను పెంచాలి' అన్న ప్లకార్డులను సభలో ప్రదర్శించసాగారు)

డ్వాక్రా గ్రూపులతో ప్రభుత్వం మాట్లాడిన తరువాత వారి అభిప్రాయాలు విని తగిన చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలున్నాయి. వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకొస్తుంది. ఇటువంటి (ప్రతిపక్షం వారినుద్దేశించి) రాజకీయాలు చేసి లబ్ది పొందాలనేది సరైన పద్ధతి కాదు. దీనికి ప్రభుత్వం ఈల్డ్ కాదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

డా.బి.యామినిబాల(సింగనమల) : అధ్యక్షా, సభకు నమస్కారం. ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న నిందారోపణ, అసభ్యపదజాలం, ముఖ్యమంత్రి గారిని విమర్శించడం తగునా అని ప్రశ్నిస్తున్నాను. 2008వ సంవత్సరంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంగన్‌వాడీ మహిళా ఉద్యోగులు ఎంతో దూరం నుంచి 'ఛలో అసెంబ్లి' అన్న కార్యక్రమం చేస్తుంటే గోషామహల్ దగ్గర వారిపై పోలీసులు ఎంతో విచక్షణారహితంగా హింసించి, బాధపెట్టి, కన్నీరుమున్నీరుగా ఏడుస్తున్నా ఏ మాత్రం దయ, జాలి, కరుణ లేకుండా వారి గోడు ఏ మాత్రం పట్టించుకోకుండ చేసింది ఆనాటి ముఖ్యమంత్రి కాదా! అని నేను

ప్రశ్నిస్తున్నాను. అలాంటి ముఖ్యమంత్రి మా నాయకుడు, మా మహా నేత, మా పార్టీ అని చెప్పుకొనే ప్రతిపక్ష నాయకులు ఒకసారి ఆలోచించాలను కోరుతున్నాను.

అర్ధాంతరంగా రాష్ట్ర విభజన జరిగి, ఆర్థికంగా అవకతవకలున్న రాష్ట్రాన్ని చుక్కాని లేని నావగా సముద్రంలో ఉన్న నావను, మహిళలకు ఎంతో సాధికారత, ఉన్నతస్థానాన్ని కల్పించిన చంద్రబాబు నాయుడి గారిని విమర్శించడం ప్రతిపక్షం వారికి తగదు. సభలోనున్న రోజా గారు ఆనాడు మహిళా సభ్యురాలిగా, నాయకురాలిగా ఉండి చంద్రబాబు గారు ఎంతో ఉన్నతమైన వ్యక్తి అని చేసిన  వ్యాఖ్యలు నిజం కాదా!

గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, వారి చేసిన విమర్శలు వారు సరిగా చేయలేని విధంగా, ప్రజలే కాదు, ప్రభుత్వ అధికారులు, మహిళలు, సభ్యులందరూ ఎంతో బాధపడి జైలుపాలై, సంసారాలు నాశనం చేసుకున్నవి నిజం కాదా!

మహిళా పక్షపాతి, మహిళాభివృద్ధికే ప్రాధాన్యమిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని విమర్శించే అర్హత గాని, స్థాయిగాని ప్రతిపక్షం వారికి లేదు. ఇప్పుడున్న ఆర్థిక ఇబ్బందులను సరిచేసి, మహిళలకు ఉన్నతస్థానం కల్పించి, అంగన్‌వాడీ ఉద్యోగులు సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తానని ఆలోచిస్తున్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల, కార్యకర్తల అభ్యున్నతికి తోడ్పడుతారు. కేవలం సభా సమయాన్ని దుర్వినియోగపరచి, అసందర్భ ప్రేలాపణ చేసి, సభను సజావుగా నడపకుండ, గోల చేస్తూ, కేకలు వేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రజా సమస్యలపై ఏ మాత్రం అవగాహన లేని ప్రతిపక్ష సభ్యులు, ప్రజా సమస్యలపై సభలో సమయాన్ని వెచ్చించకుండా, కేవలం రాజకీయ లబ్ది కోసం, మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతూ, తోటి శాసనసభ్యురాలు దళితులపై మంత్రివర్గ సభ్యులపై, ఏకంగా సభాపతి స్థానాన్ని విమర్శించడం తగుదునమ్మా అంటూ విమర్శించడం హాస్యాస్పదం.

( ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

‘ దెయ్యాలు వేదాలు వల్లిస్తాయి’  అన్న చందంగా రోజా గారు చేస్తున్న కార్యక్రమాలన్నింటిని కూడా నేను విమర్శిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ మహిళా సంక్షేమం, మహిళాభివృద్ధి, మహిళలకు ఉన్నతమైన స్థానం కల్పించింది. ముఖ్యమంత్రి గారు అంగన్‌వాడి సమస్యలను తీరుస్తారని, అంగన్‌వాడి మహిళలు ఎందుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తారని సంబంధిత మంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత కూడా సభా సమయాన్ని వృథా చేయడం సరికాదు.

శ్రీమతి వంగలపూడి అనిత(పాయకరావుపేట) ః అధ్యక్షా, ఈరోజు సభలో ప్రతిపక్షాల తీరు చూస్తుంటే వారి అనుభవరాహిత్యం తెలుస్తుంది. రోజూ ఏదో ఒక విషయంపై సభను వాయిదా వేయించాలని, సభా సమయాన్ని దుర్వినియోగం చేయాలని చూస్తుంటారు. అంగన్‌వాడీ ఉద్యోగులపై వీరికి (ప్రతిపక్ష వారినుద్దేశించి) ఈరోజు ప్రేమ పుట్టింది.

( ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

అంగన్‌వాడీలను మా ప్రభుత్వం ప్రారంభించింది. పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ అవినీతి పాలనకు 'రాష్ట్ర విభజన' ఒక పరాకాష్ట. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో మనందరం సంయమనం పాటించి, ప్రతి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ఏదో ఒక విషయంలో గొడవపడి, సభను వేదికగా చేసుకొని ప్రతిపక్షం వారి ప్రాభల్యాన్ని చూపించుకోడానికి చేస్తున్న ప్రయత్నమిది. దీన్ని ఖండించాలి. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ఈ విషయంలో సంయమనం పాటించి, పరిష్కార మార్గం చూడాలి గాని, సభను స్తంభింపజేసి, ప్రజా సమస్యలను ప్రక్కన పెట్టడం దుర్లభం.

ప్రజలు తెలుగుదేశం పార్టీపై నమ్మకం ఉంచి అధికారపక్షం వైపు మమ్మల్ని కూర్చోబెట్టారు, ప్రతిపక్షం వారిని అటువైపు కూర్చోబెట్టారు. ప్రజలకు మా ప్రభుత్వంపై, మా నాయకుడిపై నమ్మకముంది. దమ్ము, ధైర్యం ఉంటే, చేతనైతే అంగన్‌వాడీ ఉద్యోగులపై, మహిళలపై ప్రేమాభిమానాలు మీకు (ప్రతిపక్ష వారినుద్దేశించి) ఉంటే సమస్యల పరష్కారానికి సలహాలు ఇవ్వండి. సభా సమయాన్ని దుర్వినియోగం చేయవద్దు.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి) ః అధ్యక్షా, ఈ రోజు ఉదయం నుంచి సభలో జరుగుతున్న, ప్రతిపక్షాలు చేస్తున్న సంఘటనలు, కార్యక్రమాలు చాలా దురదృష్టకరం, చాలా విచారించవలసిన విషయం. అంగన్‌వాడి సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ముఖ్యమంత్రి గారు సమస్యలను పరిష్కరిస్తారు. ఈ విషయాన్ని వేరే ఫాంలో తీసుకొని చర్చిద్దామని సంబంధిత మంత్రివర్యులు చెప్పినా ప్రతిపక్షం వారు వినటంలేదు. కేవలం రాజకీయ దురుద్దేశంతో శాసనసభా సమావేశాలు జరగకుండా చేయాలని ఒకే ఒక లక్ష్యంతో సభను స్థంభింపచేస్తున్నారు. ఇది మంచి విధానం కాదు.

...

ప్రతిపక్ష సభ్యులు సానుకూలంగా స్పందించి, వేరే ఫాంలో చర్చను తీసుకోవాలని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చెప్పినా కూడా వినడం లేదు. వీళ్ళని ప్రజలు గమనిస్తున్నారు.

కనుక కేవలం రాజకీయ దురుద్దేశంతోనే వీళ్ళు (ప్రతిపక్షసభ్యులను ఉద్దేశించి) ఈ కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

**MR.SPEAKER: The House is adjourned for 10 minutes.**

**(Then the House adjourned at 10.31 a.m.)**

...

**(The House re-assembled at 10.50 a.m. with the Hon'ble Speaker in the Chair)**

## <u>సంతాప తీర్మానం</u>

మిస్టర్ స్పీకర్ః సంతాప తీర్మాన ప్రతిపాదన.

డా.దగ్గుబాటి రామానాయుడుగారు తెలుగు, తమిళం, మళయాళం, హిందీ సహా 13 భారతీయ భాషలలో 140 చిత్రాలను నిర్మించి ప్రపంచంలో అత్యధిక చిత్రాల నిర్మాతగా గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించిన స్టార్ ప్రొడ్యూసర్ డా.దగ్గుబాటి రామానాయుడు. డా.దగ్గుబాటి రామానాయుడు ప్రకాశం జిల్లాలోని కారంచేడులో 1936వ సంవత్సరం, జూన్ 6వ తేదీన జన్మించారు. ప్రతిభ ఎక్కడున్నా సరే గ్రహించి వెలుగులోకి తీసుకువచ్చిన మంచి మనిషి డా.రామానాయుడు. హైదారాబాద్‌లో తెలుగు సినీ పరిశ్రమ రావడానికి ముఖ్య కారకులలో ఒకరు డా.రామానాయుడుగారు. అలాగే వైజాగ్‌లో మొదటి సినిమా స్టూడియో నిర్మాణానికి ఆయనే కారకులు. 1963వ సంవత్సరంలో సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ నెలకొల్పి అనేక మంది దర్శకులను, హీరో, హీరోయిన్లను, సంగీత దర్శకులను, సాంకేతిక నిపుణులను చిత్ర పరిశ్రమకు పరిచయం చేశారు. తాను నిర్మించిన అన్ని సినిమాలలో ఆయన నటించేవారు. కోపరి సినిమాలో ప్రధానపాత్ర నటించారు. 1964వ సంవత్సరం విడుదలైన రాముడు-భీముడు సినిమాతో మొదలుపెట్టి ప్రేమనగర్ లాంటి భారీ చిత్రాలను నిర్మించారు. జన్మభూమి కార్యక్రమానికి ఆకర్షితులై రాజకీయాలలోకి అడుగుపెట్టిన డా.రామానాయుడుగారు 1999వ సంవత్సరంలో గుంటూరు జిల్లా బాపట్ల నియోజకవర్గంనుంచి లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. తెలుగు

చలన చిత్రపరిశ్రమకే కాకుండా భారతీయ చలనచిత్ర పరిశ్రమకు డా.రామానాయుడు చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, పద్మభూషణ్ వంటి అత్యున్నత పురస్కారాలతో సత్కరించడం జరిగింది. అలాంటి వ్యక్తి నాకు కూడా సన్నిహితులని చెప్పడం గొప్ప గౌరవంగా నేను భావిస్తున్నాను. పలు విద్యాసంస్థలకు ఆర్థిక సహాయం అందించి ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్న డా.రామానాయుడు 2015వ సంవత్సరం ఫిబ్రవరి 18వ తేదీన మరణించారు. డా.రామానాయుడిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుంది. డా. రామానాయుడు మృతి పట్ల సంతాప సూచకంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటిస్తుంది.

(సభ్యులందరూ నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించారు)

.....

**మిస్టర్ స్పీకర్: నిన్నటి 344వ నిబంధన చర్చ కొనసాగింపుగా విశ్వేశ్వరరెడ్డిగారు ఐదు నిమిషాలలో ప్రసంగాన్ని ముగించాలని చెప్పి కోరుతున్నాను.**

* * *

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి(ఉరవకొండ) : అధ్యక్షా, నిన్నటి రోజు పేరు లేకుండానే నరేంద్రగారికి నలభై నిమిషాలు ఇచ్చారు. మాకు ఐదు నిమిషాలు కూడా ఇవ్వలేదు. చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. ఈ సందర్భంలో ఒక్కసారి అంగన్‌వాడీ వర్కర్ల గురించి చర్చ చేస్తే బాగుంటుందని మీ దృష్టికి తెస్తున్నాను.

MR.SPEAKER: Please confine your discussion on 'Pattiseema Project'

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి: అధ్యక్షా, నిన్న పట్టిసీమ ప్రాజెక్టు గురించి మాట్లాడే సందర్భంగా ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని మాట్లాడారు. ముఖ్యమంత్రిగారి పైన నాకు గౌరవం ఉంది. అయితే ఒక సభాధ్యక్షుడిగా ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు రాయలసీమ ప్రాజెక్టులు ముఖ్యంగా అనంతపురం జిల్లాకు చెందిన శాసనసభ్యులు రాయలసీమ ప్రాజెక్టుల గురించి వ్యతిరేకంగా మాట్లాడడం అనే విషయంపై చాలా సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. పోనీ ఆ సందర్భంగానైనా సరే రాయలసీమకు నీళ్లు ఏ విధంగా ఇస్తారో అనే విషయాన్ని స్పష్టం చేస్తారనుకుంటే కేవలం ఊకదంపుడు ఉపన్యాసంగా మిగిలిపోవడం చాలా బాధ కలిగించింది. అధ్యక్షా, అయితే అంగన్‌వాడీ సమస్యలపైన ఏదైనా ఒకటి.........

మిస్టర్ స్పీకర్: మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

(అధికారపక్ష సభ్యులచే ఆందోళన)

MR.SPEAKER: No, please.

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ): చాలా దారుణంగా అరెస్టులు జరుగుతున్నాయి. లాఠీచార్జ్‌లు జరుగుతున్నాయి.

MR.SPEAKER: Please continue the discussion on 'Intra linking of rivers in the State of Andhra Pradesh'.

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ): రాయలసీమకు సంబంధించి ముఖ్యమంత్రిగారు నీరు ఇస్తామంటే రాయలసీమకు చెందిన అనంతపురం జిల్లా శాసనసభ్యులుగా మేము వ్యతిరేకంగా ఉన్నామనే ముద్ర వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వీరి గత చరిత్ర పరిశీలించినా, ప్రాజెక్టుల పట్ల తెలుగుదేశం పార్టీ విధానాన్ని పరిశీలించినా ఎవరు రాయలసీమకు వ్యతిరేకం, ఎవరు రాయలసీమకు అనుకూలమనేది రాష్ట్ర ప్రజలకు తెలుసు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు ప్రయోజనం కలిగించాలనే మాట చెబుతున్నారు. వీళ్లు తేదీ 01-01-2015న జీ.వో నెం.1 ఇచ్చారు. ఇది పట్టిసీమకు సంబంధించినది. ఇందులో స్పష్టంగా ఏమి ఉందంటే "Diversion of water from river Godavari to river Krishna through Polavaram Project Right Main Canal for domestic and industrial use as a part of water grid." అన్నారు. దీంట్లో రాయలసీమకు నీరు మళ్లిస్తాము అన్న విషయం ఎక్కడ ఉంది అని అడుగుతున్నాను. అదేవిధంగా కృష్ణా డెల్టాకు సంబంధించినది కూడా 75శాతం డిపెండబిలిటీతో ఈ రోజు కృష్ణా డెల్టాకు కూడా నీరు ఇస్తామని పోలవరం రిపోర్టులో గోదావరి ట్రైబ్యునల్ రిపోర్టులో స్పష్టంగా చెప్పడం జరిగింది. కృష్ణా డెల్టాకు సంబంధించి 75శాతం డిపెండబిలిటీతో నీరు ఇస్తామన్న మాట ఎక్కడ ఉందని అడుగుతున్నాను. 75శాతం డిపెండబిలిటీతో కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వకుండా రాయలసీమకు నీరు ఇవ్వడం అనేది ఎట్లా ఆచరణ సాధ్యమవుతుందో నిన్న ముఖ్యమంత్రిగారు చెబితే బాగుండేది. ఈ సందర్భంగా నేను గోదావరి ట్రైబ్యునల్‌కు సంబంధించిన దాంట్లో స్పష్టంగా ఉంది. దీంట్లో "Diverting Godavari river water into Krishna river so that the water that made available may be used for irrigating lands in the Krishna delta and as a consequence more water may be available upstream of Nagarjunasagar to be utilized." అనిఉంది. ఇంత స్పష్టంగా ఉంటే పోలవరంకి సంబంధించిన గోదావరి ట్రైబ్యునల్ అథారిటీ కేటాయింపులో స్పష్టంగా ఉంది. మీ దాంట్లో ఎందుకు లేదు? మీరు మేము నమ్మాలంటున్నారు, ఎట్లా

నమ్మాలి? మీరు చెప్పినదానికి గంగిరెద్దుల్లా తలలు ఊపడానికి మేము ఉన్నామా? తలలు ఊపకపోతే మాపైన రాయలసీమకి వ్యతిరేకం అని ప్రచారం చేస్తున్నారు. చాలా స్ట్రాటజిక్‌గా ఇంటర్‌వీన్ అయ్యి మాపైన నిందలు మోపుతున్నారు. అనంతపురం జిల్లాకి సంబంధించి ముఖ్యమంత్రిగారి నుంచి, తెలుగుదేశం పార్టీ నుంచి సర్టిఫికెట్ నాకు అవసరం లేదు. నేను ఏ విధంగా ఫైట్ చేస్తున్నానో, ఎట్లాంటి చిత్తశుద్ధి ఉందో మా జిల్లా ప్రజలకు తెలుసు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ముఖ్యంగా దీనికి సంబంధించి ఎలాంటి సర్టిఫికెట్‌లు అవసరం లేదు. ఈ రోజు రాయలసీమ గురించి అంత ప్రేమ కనబరుస్తున్నందుకు సంతోషమే. ఇప్పటికైనా రాయలసీమపైన తెలుగుదేశం పార్టీకి ప్రేమ కలిగినందుకు చాలా సంతోషిస్తున్నాను. కానీ ఆచరణలోకి రావాలి. నిన్న ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్‌కి ఉన్న ప్రాధాన్యతను వారి మాటలలో విన్నప్పుడు గాలిలో లేచి కూర్చున్నాం. ఇరిగేషన్‌కి అంత ప్రాధాన్యత ఉన్నప్పుడు ఇరిగేషన్‌కి ఈ బడ్జెట్‌లో ఎంత కేటాయించారని అడుగుతున్నాను. రూ.1,13,000 కోట్ల బడ్జెట్‌లో రూ.5,000 కోట్ల ఖర్చు కేటాయించి దాంట్లో ప్రణాళికా నిధులు రూ.4,600 కోట్లు కేటాయించి రూ.40వేల కోట్ల మాటలు మట్లాడుతున్నారు. ఇది ఏ విధంగా సాధ్యపడుతుందో చెప్పవలసిందిగా వారిని కోరుతున్నాను. పట్టిసీమ ప్రాజెక్టును ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామని వారు అంటున్నారు. ఎప్పుడో ఐదు సంవత్సరాలలో పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యేంతవరకు రాయలసీమ ప్రజలకు గొంతు ఎండిపోవాలని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారా? మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పోలవరం ప్రాజెక్టుని మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు.

......

శ్రీ వై విశ్వేశ్వర రెడ్డి (ఉరవకొండ) : ఒక సంవత్సరంలో పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేసి రాయలసీమకి నీరు ఇస్తే, నేను ఈ సభలో అడుగు కూడా పెట్టననీ ఛాలెంజ్ చేస్తున్నాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

రాయలసీమ గురించి అంత ప్రేమ చూపిస్తున్నారు. మీరు ఒక సంవత్సరంలో ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారు. పట్టిసీమకు రూ.1300కోట్లు కేటాయించారు. రాయలసీమ ప్రాజెక్టు మొత్తంగానే కాలిక్యులేట్ చేశాను. రూ.600 కోట్లు మాత్రమే ఈ బడ్జెట్‌లో కేటాయించారు. రూ.600కోట్లు ఖర్చు పెడితే వచ్చే సంవత్సరం రాయలసీమలో నీరు ఏ విధంగా పారించగలరనీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. పోనీ ఒక రూ.3,000కోట్లు కేటాయించి రాయలసీమలో వచ్చే సంవత్సరం నీటిపారుదలకు మేము ప్రిపరేషన్ చేశామంటే కనీసం ఏదో అవకాశం ఉందిలే అని అనుకోవడానికి ఉంది. ఈ రోజు హంద్రీ–నీవా, గాలేరు-నగరి, వెలిగొండ

ప్రాజెక్టుల గురించి చెబుతున్నారు. రాయలసీమలో సగటు వర్షపాతం చూస్తే రాష్ట్రంలోని కోస్తా ప్రాంతంలో 1000మిల్లీ మీటర్ల వర్షపాతం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో 1100 మిల్లీమీటర్ల వర్షపాతం ఉంది. మా జిల్లాలో 540 మి.మీటర్ల వర్షపాతం ఉంది. రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లుగా జలయజ్ఞం ప్రాజెక్టులను పూర్తి చేసినా 20శాతానికి మించి ఇరిగేషన్ వచ్చేటటువంటి అవకాశం లేదు.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

అలాంటి జిల్లాలో ఉన్న మాకు గోదావరి నీళ్లు వస్తాయంటే, కృష్ణా నీళ్లు అదనంగా వస్తాయంటే గోదావరి ద్వారా సప్లిమెంట్స్ వస్తే మేము మొదటగా సంతోషపడే వాళ్లం. కానీ ఈ ప్రభుత్వం మాటలకు, కార్యాచరణకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నందున మేము నమ్మలేకపోతున్నాము. ఈ రోజు హంద్రీ-నీవా గురించి నిన్న మంత్రిగారు మాట్లాడేటప్పుడు చెప్పారు. 16టి.ఎం.సీల నీరు హంద్రీ-నీవా మొదటి దశ కింద ఇచ్చాము. తద్వారా 11టి.ఎం.సీల నీటిని అనంతపురం జిల్లాకి ఇచ్చామని చెప్పారు. 11టి.ఎం.సీల నీరు ఇచ్చామనీ గర్వంగా చెప్పుకుంటున్నా రూ.100కోట్లయినా హంద్రీ-నీవా నిర్మాణం పైనా ఖర్చు పెట్టారా?

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

మీరు ప్రాజెక్టు పైనా, కాలువలపైనా తిరిగినంత మాత్రాన నీరు రాదు. ఈ రోజు నీళ్లు వచ్చాయంటే దానికి ప్రధానమైనటువంటి కారణం వై.ఎస్ రాజశేఖరరెడ్డి గారి హయాంలో దాదాపు ఆ ప్రాజెక్టుపై రూ.5000కోట్ల ఖర్చు పెట్టడం జరిగింది. తొమ్మిది సంవత్సరాల కాలంలో మీరు కేవలం రూ.13కోట్లు ఖర్చు పెట్టి మేమే 16టి.ఎం.సీల నీరు ఇచ్చామని ఈ రోజు చెబుతున్నారు. ఇది నమ్మదగిన విషయం కాదు. గత సంవత్సరంలో కూడా మా జిల్లాకి 8టి.ఎం.సీల నీరు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. హంద్రీ-నీవా మొదటి దశ పూర్తయింది. ఇంకో రూ.300కోట్లు చార్జీలు పెరిగినప్పటికీ ఇంకా రూ.100కోట్ల ఖర్చు పెడితే మొదటి దశ క్రింద నిర్మాణ పనులన్నీ కూడా 97శాతం పూర్తయ్యాయి. ఈ రోజు ఆ ప్రాజెక్టు కింద 2లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి ఉపముఖ్యమంత్రి కే.ఈ. కృష్ణమూర్తి గారి నియోజకవర్గంలో గానీ, కర్నూలు మరియు అనంతపురం జిల్లాలోని ఉరవకొండ ప్రాంతంలో 2లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంది. మీకు రాయలసీమపై చిత్తశుద్ధి ఉంటే అనంతపురం జిల్లా పట్ల నిజమైన ప్రేమ ఉంటే మీరు ఏమి చేశారని నేను అడుగుతున్నాను. ఈ సారి 11 టి.ఎం.సీల నీరు ఇచ్చామని చెబుతున్నారు. ఈ 11 టి.ఎం.సీల నీటితో 11లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంది. ఎన్ని లక్షల ఎకరాలకు నీరిచ్చారని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఈ రోజు మీరు చెరువులు నింపడానికి 2,3 టి.ఎం.సీలు ఇస్తే ఆ నీటిలో ఎంత నీరు వృథా చేశారు? వీళ్లకి ఒక ప్రణాళిక లేదు. ప్రణాళిక లేకుండానే ఒక టి.ఎం.సీకి రూ.15కోట్ల ఖర్చు పెట్టి నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తీసుకొస్తే ఆ నీటిని ఎక్కడ పడితే అక్కడ వృథా చేయడం జరిగింది.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

హంద్రీ-నీవా రెండు దశలలో కూడా 76 ప్యాకేజీలు ఉంటే (బెల్) 4 ప్యాకేజీలకు మించి పని జరిగిందా అని అడుగుతున్నాను. ఈ రోజు మొత్తం ప్యాకేజీలలో క్రాంటాక్టర్లంతా వెళ్లిపోయారు. ఈ రోజు ఇంజనీర్లకు పని లేదు, ఎవరికీ పని లేనటువంటి పరిస్థితి ఉంది. గాలేరు-నగరికి సంబంధించి కూడా ఈ సందర్భంగా చెప్పదలచుకుంటున్నాను. మీరు కేవలం రూ.17కోట్ల మాత్రమే ఖర్చు పెట్టారు. గ్రావిటీ ద్వారా నీరు వచ్చే పథకానికి కూడా నీరు ఇవ్వాలని మీకు లేదు. నిన్న ఒక ఆయన ఫోన్ చేశాడు. సార్, ముఖ్యమంత్రి గారు నగరి-గాలేరు అంటున్నారు. సార్ ముఖ్యమంత్రి గారు చెప్పడం చూస్తే నగరి నుంచి గాలేరు అంటూ గాలేరు నుంచి నగరికి నీరు వస్తుందని చెప్పాడు. (ప్రతిపక్ష పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు) అంటే ఆ ప్రాజెక్టును మీరు చూడలేదని అర్థమవుతున్నది. కాబట్టే మీ నోటికి రావల్సిన మాట నగరి-గాలేరు అంటే అర్థం అవుతుంది.

(ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, మాట్లాడండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం) ః అధ్యక్షా, 1988వ సంవత్సరంలో ఇదే శాసనసభలో ఆరోజు ప్రతిపక్షంలో ఉన్న రాజశేఖరరెడ్డి గారు తెలుగుగంగ గురించి మాట్లాడిన మాటలు అధ్యక్షా..... శ్రీశైలం కుడి గట్టుపైన ఉన్న ఎడమ బ్రాంచి కాలువని మద్రాసు నీటి సరఫరాతో కూడా కలిపి దీనికి "తెలుగుగంగ ప్రాజెక్టు" అని నామకరణం చేశారు. కాకపోతే మాకు కూడా ప్రాజెక్టులు ఇచ్చి దానికి "నందమూరి వారి గంగ" అని పెట్టండి. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు) ఆ రోజు ఇదే ఎగతాళిగా ఇదే పదజాలంతో రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడారు. అప్పుడు స్పీకర్ స్థానంలో ఉన్న స్పీకర్ గారు మాట్లాడుతూ నందమూరి ఏమిటండీ, ఇక్కడ పర్సనల్‌గా తెలుగు గంగ అని మంచి పేరు పెట్టి ఉంటే ఇంత వ్యంగ్యంగా మాట్లాడాలా అని అధ్యక్షుల వారు అన్నారు. గాలేరి-నగరి, హంద్రీ-నీవా, తెలుగుగంగ ఆ మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఈ కార్యక్రమాలను చేపడితే మూడు దశాబ్దాల క్రితం ఇదే ఎగతాళి, ఇదే బాధ్యతారాహిత్యం.

అధ్యక్షా, ప్రక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి మాట్లాడుతున్నాడంటే దీనికి వీళ్లు మాట్లాడే భాష కారణం కాదా అధ్యక్షా? నిన్న మన ప్రక్కనే వున్న శాసనసభలో చర్చ జరిగింది. ఏడు ముంపు మండలాల మీద చర్చ జరిగితే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయకుండా ప్రధానమంత్రి

నరేంద్ర మోదీగారిని ఒప్పించి చంద్రబాబు నాయుడుగారు ఆ ఏడు ముంపు మండలాలను మన రాష్ట్రంలో కలపడం వల్ల పోలవరం ప్రాజెక్టుకి ఒక కార్యరూపం వచ్చింది.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

దయచేసి వ్యంగ్యంగా మాట్లాడి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయకండి. రాష్ట్ర ప్రయోజనాల్ని దెబ్బ తీస్తే పుట్టగతులు ఉండవు. దెబ్బ తీస్తే పుట్టగతులు ఉండవు.

శ్రీ వై విశ్వేశ్వర రెడ్డి(ఉరవకొండ) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తెలుగుగంగ ప్రాజెక్టు గురించి చాలా బాధపడుతున్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు ఎస్టిమేట్స్ రూ.4,432కోట్లు అయితే మరీ గొప్పగా రామారావు గారి మీద ఎంతో భక్తి ఉన్నట్టుగా చెప్పుకునేటటువంటి మీరు మీ తొమ్మిది సంవత్సరాల కాలంలో రూ.938కోట్లు ఖర్చు పెడితే, రాజశేఖరరెడ్డిగారి 5సంవత్సరాల కాలంలో రూ.1298కోట్లు ఖర్చు పెట్టారు. ఆ రోజులలో రాయలసీమ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులకై పోరాటం జరిగిన సందర్భంగా పోరాటాల పట్ల స్పందించే గుణం ఉన్నటువంటి రామారావు గారు ఆ రోజు స్పందించి హంద్రీ-నీవా మిగులు జలాల ఆధారంగా ప్రాజెక్టులను ఆ రోజు అనౌన్స్ చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టు అనౌన్స్‌మెంట్ వెనుక ఒక గొప్ప పోరాటం ఉంది. అదే సందర్భంలో రామారావుగారు అనౌన్స్ చేయడం వల్ల ఈ రోజు ముందుకు తీసుకుపోవడానికి అవకాశం ఉంది. కానీ, రామారావుగారి వారసులుగా వచ్చినటువంటి వీరు ఆచరణలో రామారావుగారి ఆశలు నీరు కార్చారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

అధ్యక్షా, హంద్రీ-నీవాకి రూ.6,850కోట్లు అవసరముంటే కేవలం రూ.13కోట్లు మీరు ఖర్చు పెట్టారు. అయితే రూ.3,196కోట్లు ఖర్చు పెట్టిన మేము రాయలసీమకి వ్యతిరేకమా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. మీరు వెలిగొండ ప్రాజెక్టుకి 13కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. కానీ మేము రూ.14,048కోట్లు ఖర్చు పెట్టాము. కాబట్టి వెనుకబడిన ప్రాంతాలపైన రాజశేఖర్ రెడ్డిగారికి చిత్తశుద్ధి ఉందని చెబుతున్నాను. రాయలసీమ గురించి మాపైన ఆరోపణ చేసే నైతిక అర్హత వారికి లేదని ఈ సందర్భంగా స్పష్టంగా తెలియజేస్తున్నాను. వారి తొమ్మిది సంవత్సరాల పరిపాలనా కాలంలో నిజంగా ఆ ప్రాజెకుల్లపై ఖర్చు పెట్టి ఉంటే, ఈ రోజు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట హంద్రీ-నీవా కాలువ, గాలేరు-నగరి కాలువ (బెల్) అదే విధంగా వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించినటువంటి వెలిగొండ రిజర్వాయర్‌కి ఈ రోజు అవకాశం వచ్చి ఉండేది. ఆ రోజు తెలుగుగంగపై అంతో ఇంతో ఖర్చు పెట్టాము కాబట్టి దానికి నీరు తెచ్చుకోగలిగాం. అదేవిధంగా ఆ రోజు ఆల్‌మట్టిపై వాళ్లు ఖర్చు పెట్టారు కాబట్టి దానికి వారు

నీరు తెచ్చుకోగలిగారు. ఈ ప్రభుత్వ వైఫల్యం వల్లనే ఈ రోజు నీళ్లపైనా హక్కులు కోల్పోయామని చెబుతున్నారు.

...

ఒక చిన్న విషయం చెప్పి నేను ముగిస్తాను అధ్యక్షా. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌కు సంబంధించి కర్నాటక ఒక క్లారిఫికేషన్ అడిగిన సందర్భంలో The tribunal clarified like this ..... there is no ground for limiting the use of the remaining water by Andhra Pradesh to its existing carry over capacity, if the remaining water is not used by the Andhra Pradesh it will be wasted to the sea అని చెప్పారు. అంటే అంతో యింతో కొంచమైనా మిగులు జలాల మీద మనం నిర్మాణాలు చేసుకునే కనీస అవకాశముంది. కాని సుప్రీంకోర్టులో 1997లో ఓఎస్ నెంబర్ వన్ పైన సూట్ నెంబర్ టు పైన మన రాష్ట్రం కర్నాటక వేసిన సూట్లపైన వాదించేటప్పుడు మన రాష్ట్రం తరపున వాదించిన అడ్వకేట్ ఆ రోజున ఫెయిల్యూర్ కావడం వల్లనే సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇవ్వడం జరిగింది. Within limits of its same that may be allocated to it ultimately without raising any claim of prior use, protected use, or committed use of the water in the projects objected to the Learned Counsel was also prepared to furnish an understanding to that effect in writing in fact, letter has also been filed on 02.03.2006. సుప్రీంకోర్టు ఈ జడ్జిమెంటులో ఆ రోజు క్లియర్‌గా ఏం చెప్పిందంటే మిగులు జలాల మీద ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని చెప్పడం జరిగింది. దీని వల్ల మన రాష్ట్రానికి ఎంతో నష్టం జరిగింది. రాజశేఖర రెడ్డి గారు ఒక మెమో ఫైల్ చేశారని వీళ్లు ఇవ్వాళ ఇక్కడ చెప్పడం జరిగింది. ఆ మెమో ఏ సందర్భంలో ఫైల్ చేయాల్సివచ్చిందో నేను చెబుతాను. ఆ రోజున బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు కర్నాటక తదితర రాష్ట్రాలు పెద్దయెత్తున ఒత్తిడి తీసుకొచ్చారు. సుప్రీమ్ కోర్టు దానికనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఒక మెమో ఫైల్ చేయాలని, లేకపోతే వాళ్ల వాదనను అంగీకరించబోమని చెప్పడంతో The Upper States strongly relied upon para 28 of the Supreme Court Judgment in OS1 reported in 9 Section 572 and to grant injunction restraining Andhra Pradesh from going ahead with the said projects. నిర్మాణాలేవీ చేయడానికి వీల్లేదని, ఆ పద్ధతుల్లో ఒక అండర్‌టేకింగ్ ఇవ్వకపోతే ఇంజంక్షన్ ఇవ్వాల్సివస్తుందని దానిలో స్పష్టంగా చెప్పడం జరిగింది. అందుకే ఈ రోజు నేను చెబుతున్నదేమంటే బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ముందు మన హక్కులు కోల్పోవడానికి కారణం తొమ్మిది సంవత్సరాలు మీరు అధికారంలో వున్నప్పుడు ఒక్క గంప మట్టి తీసెయ్యకపోవడం వల్ల ఒక్క ఇటుకపెళ్ల పెట్టకపోవడం వల్లనే మన రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చిందని చెబుతున్నాను. ఆ రోజున ఓఎస్ వన్‌లో మీ వాదనలో పస లేకపోయినందువల్లనే రాజశేఖర రెడ్డి గారు తప్పనిసరి పరిస్థితుల్లో ఆవిధంగా చేయాల్సి వచ్చిందని తెలియజేస్తున్నాను. అందువల్లనే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంపైనే మాకు హోప్ అని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. నేను చెబుతున్నది ఇక్కడున్న అందరూ అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

ఎందుకంటే మనం డివైడెడ్ స్టేట్‌లో వున్నాం. చంద్రబాబు నాయుడు గారు అన్‌డివైడెడ్ స్టేట్ ముఖ్యమంత్రిగా ఆలోచించవద్దని కోరుతున్నాను. ఈ రోజున కోర్టులున్నాయి, ట్రైబ్యునళ్లున్నాయి, బోర్డులున్నాయి. గోదావరి నదికి బోర్డు ఏర్పడి వుంది. కృష్ణా నదికి ఒక బోర్డున్నది. రేప్పొద్దున ఈ బోర్డులే ప్రాజెక్టుల వారీగా అలొకేట్ చేసే అవకాశముంది. ఎందుకంటే అనంతపురం జిల్లాలో తుంగభద్ర బోర్డు ద్వారా మేం బాధలు అనుభవిస్తున్నాం. అలాంటి బోర్డులేర్పడుతున్న నేపథ్యంలో మీరు ఫాల్స్ ప్రిస్టేజీలకు పోకండి. ఎన్నో దశాబ్దాల పోరాటాల ఫలితంగా మనం సాధించుకున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆచరణ సాధ్యం కాకుండా పోయే పరిస్థితులు ప్రస్తుతం కన్పిస్తున్నాయి. తెలంగాణా ప్రభుత్వం ఇప్పటికే అబ్జెక్షన్స్ రెయిజ్ చెయ్యడం మనం చూస్తున్నాం. ట్రైబ్యునల్‌కు కంప్లెయింట్ చేయడం జరిగింది. మీరూ మేమే కాదు ఈ రాష్ట్రంలో వున్నది. మీకంటే ముందు నుంచి మాకంటే ముందు నుంచి వున్నవారు కూడా వున్నారు. మీ తర్వాత, మా తర్వాత వచ్చిన వారు కూడా వున్నారు. ఎంతోమంది ఇంజనీరింగ్ నిపుణులున్నారు. రైతులున్నారు. రైతు సంఘాలున్నాయి. వాళ్లందరినీ విశ్వాసంలోకి తీసుకోండి. మీకొచ్చిన కొద్దిపాటి మెజారిటీతో మీరు అహంభావంగా ముందుకు పోవడానికి ఈ రోజున్న పరిస్థితుల్లో అవకాశం లేదు. వీళ్లంతా అబ్జెక్షన్స్ రెయిజ్ చేస్తే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఏదైనా అన్యాయం జరిగితే రేప్పొద్దున కేంద్రం కూడా ఈ ప్రయోజనాలన్నీ పట్టిసీమ నెరవేరుస్తుంటే మీకు ప్రత్యేక హోదా ఎందుకివ్వాలని, పోలవరం ఎందుకని క్వశ్చన్ చేసే పరిస్థితి వస్తే మేం ఏంకావాలని అడుగుతున్నాను. అదే మా ఆందోళన. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎట్టి పరిస్థితుల్లోనైనా దెబ్బ తింటే లేదా మూత పడితే మా రాయలసీమ భవిష్యత్తు నాశనమవుతుంది. మా రాయలసీమకు సమాధి కట్టినట్లవుతుంది. అందుకే మేము ఈ సందర్భంగా మా ఆందోళన వ్యక్తపరుస్తున్నాము. రాయలసీమకు వాళ్లు నీళ్లిస్తే మేం అంగీకరిస్తాము. ఆ చిత్తశుద్ధిని వాళ్లు బడ్జెట్‌లో........... (మైకు ఆగిపోయింది....)

మిస్టర్ స్పీకర్ః చివరి వాక్యాలు చెప్పి ముగించండి.....

శ్రీ వై. విశ్వేశ్వర్ రెడ్డి(ఉరవకొండ)ః చివరిగా వాళ్లను ఒక్క మాట అడుగుతున్నాను. ఈ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్ర ప్రజలందరి బతుకులు ముడిపడి వున్నాయి. హేస్టీ స్టెప్ తీసుకోవద్దని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అందరినీ విశ్వాసంలోకి తీసుకోండి. ఇంత హడావుడి అవసరం లేదు. ఈ హడావుడి చూస్తుంటే నాకు ఈ మధ్య జరిగిన ఒక విషయం గుర్తుకొస్తున్నది. ఆ విషయం చెప్పి నేను ముగిస్తాను. అదేమంటే ఈ మధ్య నేను నాకు తెలిసిన ఒక యింటికెళ్లాను. అక్కడ తల్లీ, బిడ్డా బాగా కొట్లాడుతున్నారు. బిడ్డ రాక రాక యింటికొస్తే ఎందుకు కొట్లాడుతున్నావని తల్లినడిగితే ఆమె ఏంచెప్పిందంటే తన బిడ్డకు తల్లినైన తనమీద, తండ్రి మీదా ఏ మాత్రం ప్రేమ లేదని, తండ్రి చనిపోయిన రోజున వచ్చిన ఆమె తండ్రి చనిపోయిన తరువాత చాలా రోజుల తరువాత మళ్లీ ఆ రోజున వచ్చిందని, ఆ రోజున కూడా ఎందుకు వచ్చిందంటే తన తండ్రి యాక్సిడెంటుకు సంబంధించిన విషయం కోర్టులో

పరిష్కారమై ఆ డబ్బులు వచ్చినందున తల్లి మీదా తండ్రి మీదా అమాంతమైన ప్రేమ పుట్టుకొచ్చి ఆ డబ్బుల కోసం వచ్చింది తప్ప తల్లి మీదా తండ్రి మీదా ఎంత మాత్రం ప్రేమతో కాదని చెప్పింది. సరిగ్గా అలాంటి ప్రేమ ఏదో పట్టిసీమ ప్రాజెక్టు మీద ఈ ప్రభుత్వానికి కనపడుతున్నదన్న అభిప్రాయం నేను ఈ సందర్భంగా వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం)ః అధ్యక్షా నేను ఒక చిన్నక్లారిఫికేషన్ అడుగుతున్నాను. విశ్వేశ్వరరెడ్డి గారు కమ్యూనిస్ట్ ఉద్యమం నుంచి వచ్చిన వారు. రాయలసీమలో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో నీటి విలువ గురించి తెలియనివారు కారు. అయినా హంద్రీ నీవా ప్రాజెక్టు అనేది రాజశేఖర రెడ్డి గారి హయాంలో 27 మంది ఇంజనీర్ల సస్పెన్షన్‌కు కారణమైన పథకం. అడుగడుగునా అవినీతి అక్రమాలు చోటుచేసుకొని విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోపిడీ చేస్తే 27 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేశారు ఆ రోజున. హంద్రీనీవా కింద చేపట్టిన పనులలో అసలు పంట కాలువలే లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు మంత్రి ఉమామహేశ్వర రావు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 16 టిఎమ్‌సీల నీటిని తీసుకొచ్చి అనంతపురం జిల్లాలోని చెరువులను నింపితే అది కూడా ఓర్చుకోలేకపోతే యిక వేరే ఏం చెయ్యాలో విశ్వేశ్వర రెడ్డి గారు చెప్పాలి. మాకు హెచ్ఎల్‌సి వుంది. దానిని కూడా 400 కిలోమీటర్ల దూరంలో వేశారు. దానికి అప్పట్లో కేటాయించింది 32.50 టిఎమ్‌సీలే. ఎందుకంత దూరంలో కాలువలు తవ్వారంటే అది ఓ దుర్భిక్ష ప్రాంతం కాబట్టి ఎక్కువ దూర ప్రాంతం మీదుగా నీళ్లు ప్రవహిస్తే ఆ మేరకు ఆయా ప్రాంతాలలో భూగర్భజలాలు పెరుగుతాయి కాబట్టి ఆ దరిదాపులో మంచినీటి సౌకర్యాలు కూడా వస్తాయన్న కారణంతో అంత పొడవు కాలువలు తవ్వారు. హంద్రీనీవా ద్వారా 16 టిఎమ్‌సీల నీరు తీసుకొచ్చి అనంతపురం జిల్లాలోని చెరువులను నింపిన కారణంగానే ఈ రోజు జిల్లాలోని 29 వేల బోర్లలో నీరు రీఛార్జ్ అయ్యాయి. అందువల్లనే ఈ రోజున కొన్ని వందల వేల కోట్ల రూపాయల విలువైన పంటలను మా జిల్లాలో కాని, పులివెందుల నియోజకవర్గంలో కాని బతికించుకోగలిగాం. ఈ రోజున తాడిపత్రికి నీరివ్వగలిగామన్నా, పులివెందులకు నీరివ్వగలిగామన్నా ముందుచూపుతో హంద్రీనీవాను తీసుకురావడమే దానికి కారణం. అవన్నీ మరిచిపోయి ప్రజల్ని మభ్యపెట్టే విధంగా ఇంత పవిత్రమైన శాసనసభను అసత్యాలు ప్రచారం చేసుకోవడానికి, రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి వాడుకోవడం చాలా దుర్మార్గమైన విషయం. అందులోనూ విశ్వేశ్వరరెడ్డి గారిలాంటి వారు ఇలా మాట్లాడడం చూస్తుంటే ఆరు నెలలు సావాసం చేస్తే వారు వీరవుతారన్నట్లు ఆయన కూడా వారి పంచన చేరి వారి బాటలో మాట్లాడుతున్నట్లుగా......(మైకు ఆగిపోయింది.)

శ్రీ బి.జయ నాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు)ః అధ్యక్షా, రాష్ట్రం సంక్షోభంలో వున్నప్పుడు విపరీతమైన పరిస్థితుల్లో ఈ రాష్ట్రాన్ని విభజన చేసిన సందర్భంలో ఇటు రైతుల సంక్షేమం గురించి, బాగు గురించి అటు ఇరుప్రాంతాల వారికి న్యాయం జరిగే విధంగా ముఖ్యంగా మా

రాయలసీమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించే ఈ పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం గురించి వచ్చిన ఈ చర్చ సందర్భంగా నేను ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు విశ్వేశ్వర రెడ్డి గారిని ఒక విషయాన్ని సూటిగా వారి భాషలోనే అడుగుతున్నాను. పది సంవత్సరాల మా హయాములోనే చేశాం, ఎన్నో వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టామని చెబుతున్న వారికి నేను వారి భాషలోనే అడిగేదేమంటే హంద్రీ నీవా కింద మా కర్నూలు జిల్లాలోనే దాదాపు 80 వేల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాల్సి వుండగా పది సంవత్సరాలుగా ఎంతో చేశామని చెబుతున్న వారు కేవలం 12 వేల ఎకరాలకు మాత్రమే నీరిచ్చారు. నేను సూటిగా మీ భాషలోనే అడుగుతున్నాను.

...

వారి అంత అనుభవం, పరిజ్ఞానం, ఇంటర్నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసి చదివే సత్తా నాకు లేకపోయినా రైతుల గురించి చర్చ వచ్చినపుడు నేను ఒకటే అడుగుతున్నాను. మీరు రాయలసీమ ప్రాంతంలో ఎన్ని వేల ఎకరాలకు నీరిచ్చారు? ఈ శాసనసభకు నేను సభ్యుడిగా ఎన్నికైన తర్వాత పిట్టకథలు చెప్పాలనే విషయం అర్థమైంది. అంతకు ముందు నాకు ఆ విషయం గురించి తెలియదు. ఇపుడు నేనొక చిన్న కథ చెబుతాను. వాస్తవంగా అది కథ కాదు జరిగిన వాస్తవం. సవిత్వి కాటక యజ్ఞంలో భరద్వాజ మహర్షి యాగం నిర్వహిస్తుండగా గౌతమ మహర్షి ఆ యాగానికి వచ్చినపడు కొంత మంది అసూయాపరులైన మహర్షులు ఆయనను అభాసుపాలు చేయాలని మాయా గోవును సృష్టించి ఆ గోవు చనిపోయిందని, ఆ గోహత్యా పాతకం గౌతమ మహర్షికి కలిగే విధంగా ఆరోపణ చేస్తే ఆ మహర్షి, మహానుభావుడు చేసిన తపస్సు వలన ఈ రాష్ట్రంలో గోదావరి నది రావడం జరిగింది. ఈ ఉదాహరణ ఎందుకు చెబుతున్నానంటే ఈ రాష్ట్రం కష్టాలలో ఉన్నప్పుడు మా రాయలసీమ ప్రాంతానికి నీరివ్వాలని ఒక అపర గౌతముడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ రోజు తపస్సు చేస్తుంటే అసూయాపరులైన మహర్షులలాగా ప్రస్తుత ప్రతిపక్ష సభ్యులు మాయల మరాఠీలలాగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ రోజు గౌరవ ప్రతిపక్ష సభ్యులను నేను సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలుస్తున్నప్పుడు ముఖ్యమంత్రి గారు కరవు ప్రాంతమైన రాయలసీమకు ఆ నీటిని తరలించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రిగారు ఎపుడూ కూడా రాష్ట్రంలో రెండు జిల్లాలు ముఖ్యమని, అందులోనూ అనంతపురం జిల్లా మీద ఎక్కువ ప్రేమని చెబుతుంటే మా కర్నూలు జిల్లా మీద ప్రేమ తగ్గిందేమో అనుకున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రానికే ఒక సంకేతం ఇచ్చే విధంగా ఓట్లు వేసినవారితోబాటు వేయనివారు కూడా బాగుండాలని జిల్లా మొత్తానికి సక్రమంగా నీటిని అందించాలని రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు జిల్లాకు నీరందించాలని మేం మాట్లాడుతుంటే టెండర్ల గురించి, పర్సెంటేజీల గురించి, ఎక్స్‌టెన్షన్ల గురించి వారు మాట్లాడుతున్నారు. నా నియోజకవర్గం ఎమ్మిగనూరులో సుమారుగా పది సంవత్సరాల క్రితం గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ ప్రారంభమైనది. ఆ ప్రాజెక్టు గురించి నేను శాసనసభ్యునిగా ఎన్నికైన నాటినుంచి ఈ సభలో మాట్లాడుతున్నాను. అప్పటి ముఖ్యమంత్రి గారు ఆ ప్రాజెక్టుకు

దాదాపు పది సంవత్సరాల నుంచి ఇంతవరకు నీరు పారించిన పాపాన పోలేదు. కానీ ఆ ప్రాజెక్టుకు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. రెండోపక్క చూస్తే పోలవరం హెడ్‌వర్క్స్ పూర్తికావడానికి సుమారు నాలుగు సంవత్సరాలు పడుతుంది కాబట్టి ఈ మధ్య కాలంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా మా రాయలసీమ ప్రాంతానికి నీరందించాలనే సదుద్దేశంతో ఈ రోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టినా ఆ పథకం గురించి ప్రస్తావిస్తూ మా ప్రాంతానికి నీరు రావద్దనే విధంగా వీరు మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష నాయకులు కూడా రాయలసీమ వాసే. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి నీరందించాలని ముఖ్యమంత్రిగారు ప్రయత్నిస్తున్నప్పుడు వారెందుకు ఇబ్బందిపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ప్రతిసారీ సీక్రెట్ అజెండా గురించి మాట్లాడేవారు దీని వెనుక ఉన్న సీక్రెట్ అజెండా గురించి కూడా చెప్పాలని కోరుతున్నాను. మన రాష్ట్రం కొత్తగా ఏర్పడింది కాబట్టి రాజధాని కూడా లేదు. కాబట్టి ఒకపక్క పారిశ్రామికపరంగా అభివృద్ధి చేసేందుకు, మరొకపక్క ప్రజలకు తాగునీరు, పొలాలకు సాగునీరు అందించేందుకు పెద్దఎత్తున అమెరికన్ సిస్టమ్ ఉపయోగించుకొని 30 టర్బైన్ల ద్వారా పైప్‌లైన్‌లు వేసి కొత్త పద్ధతుల్లో ప్యాకేజీ విధానంతో ఈ రోజు చేపడుతున్న ఈ ప్రాజెక్టు గురించి ఈ విధంగా రభస చేస్తున్నారు. కావున ఈ చర్చలో రాయలసీమ శాసనసభ్యులందరూ మన ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించే విషయంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలను దయచేసి రాజకీయం చేయవద్దని సభాముఖంగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు తమ పార్టీ సభ్యులు శ్రీ కె.విశ్వేశ్వర్‌రెడ్డిగారికి వివరణ ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని కోరసాగారు)

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః (మైక్ లేకుండా) వివరణ ఇవ్వడానికి కూడా ఇబ్బంది పెడితే ఎలా?

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి(కొత్తపేట)ః అధ్యక్షా, మన రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు మన దేశంలో రైస్ బౌల్‌గా పేరుప్రఖ్యాతులు పొందిన ప్రాంతాలు. బ్రిటీష్ పరిపాలనా కాలంలో సర్ ఆర్థర్ కాటన్ గారు ఆనాడు చొరవ తీసుకొని మా ప్రాంత రైతాంగం వరదలు వచ్చినపుడు ఇళ్లు, పొలాలు వరదలకు గురవుతున్నప్పుడు, పంట వరదలో కొట్టుకుపోయే పరిస్థితిని, రైతులు పడుతున్న దయనీయ స్థితిని గమనించారు. వరదలలో ఇళ్లు, పొలాలు కొట్టుకుపోయినపుడు తాటిచెట్లు పెంచి ఆ పండ్ల రసాన్ని అట్లుగా పోసుకొని తిని జీవనం సాగించేవారు. అటువంటి తరుణంలో సర్ ఆర్థర్ కాటన్ మహానుభావుడు 1847 నుంచి 1852 వరకు అయిదు సంవత్సరాలలో కేవలం రూ.4లక్షలు వెచ్చించి ధవళేశ్వరం ఆనకట్ట కట్టారు. దానికి ప్రతిఫలంగా సుమారు ఆరు లక్షల ఎకరాలు సాగుచేస్తున్నారు. తరవాత ఆ

ఆనకట్టకు గండిపడితే అప్పటి ప్రభుత్వం రూ.28 కోట్లతో అంచనా వేసి పనులు ప్రారంభించగా ఆ తరవాత వ్యయం రూ.150 కోట్లకు పెరిగి 1982లో 3.5 మీటర్లు ఎత్తుతో 135 గేట్లతో కొత్త ఆనకట్టను పూర్తి చేశారు. ప్రస్తుతం సుమారు 10,60,000 ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఆ రోజు ఆ రకంగా మాకు సర్ ఆర్థర్ కాటన్ గారు నిర్మించిన ప్రాజెక్టు ద్వారా సాగునీటిని మా ప్రాంతానికి అందించారు. అందువలన సర్ ఆర్థర్ కాటన్ విదేశీయుడైనా మా ప్రాంత ప్రజలకు మేలు చేసిన వ్యక్తి కాబట్టి వారంటే మా ప్రాంత రైతులకు చాలా భక్తిభావం, గౌరవం ఉంది. ఈ రోజు ప్రభుత్వం ఏర్పడిన తరవాత మాకు డెల్టా రైతులంటే విపరీతమైన ప్రేమని చెబుతున్నారు. మేం ప్రతిపక్షంలో ఉన్నా కూడా మేం అందరం రాజశేఖరరెడ్డిగారి ఫాలోవర్స్‌మని చెబుతున్నాను. ఎందుకంటే పాదయాత్ర చేయడం రాజశేఖరరెడ్డి గారి నుంచే అందరూ నేర్చుకున్నారు. మొదటి సంతకం ప్రజలకు సంబంధించి చేయడం కూడా రాజశేఖరరెడ్డి గారి నుంచే అందరూ నేర్చుకున్నారు. మాట నిలబెట్టుకోవడం కూడా రాజశేఖరరెడ్డి గారి నుంచి నేర్చుకొని ఉంటే ఈ రోజు రైతులకు రుణమాఫీ వచ్చి ఉండేదని మనవి చేస్తున్నాను. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలకు ముందే వారి తండ్రి రాజశేఖరరెడ్డిగారు చేసిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీరందించి రాయలసీమ మొత్తానికి నీరివ్వాలి, ఉత్తరాంధ్ర జిల్లాలకు ముఖ్యంగా విశాఖపట్నం జిల్లాకు కూడా నీరందించాలని, గోదావరి జలాలను స్టెబిలైజ్ చేయాలనే ఆలోచనతో ఆనాడు ఆ కార్యక్రమం తీసుకున్నారు. నా నియోజకవర్గమైన రావులపాలెం నుంచి ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 11వ తేదీవరకు పాదయాత్ర చేసి పోలవరం కోసం కష్టపడిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు. ప్రపంచానికే పాఠాలు చెప్పాను, తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకొనే నాయకుడు డెల్టా ప్రాంతానికి వారు కేటాయించిన మొత్తమెంత అని అడుగుతున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు మా ప్రాంతానికి వచ్చినపుడు డెల్టా పరిస్థితి గురించి వివరించి వరదలు వచ్చినపుడు గోదావరి కరకట్టలకు గండి పడుతున్నాయని, వాటిని పటిష్టం చేయాలని కోరితే రూ.350 కోట్లు మంజూరు చేసి కరకట్టలు పటిష్టం చేసి కోనసీమ ప్రాంతంతోబాటు మొత్తం డెల్టా రైతులకు భరోసా కల్పించారు రాజశేఖరరెడ్డిగారు. మీరు తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇటువంటి కార్యక్రమం డెల్టా ప్రాంతానికి చేశారా? సర్ ఆర్థర్ కాటన్ గారు చేసిన కార్యక్రమాల తరవాత అంత భారీ కేటాయింపులు చేసింది రాజశేఖర్‌రెడ్డిగారే. రూ.3600 కోట్లతో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆనాటి సర్ ఆర్థర్ కాటన్ గారు చేసిన కట్టడానికి మరలా రెనోవేట్ చేయడంకోసం డెల్టా ఆధునీకరణ కార్యక్రమం ప్రారంభించినది రాజశేఖర్ రెడ్డిగారు. ప్రస్తుతం నీటిపారుదల శాఖ మంత్రి గారు నిపుణులను పంపించి గతంలో రాజశేఖర్ రెడ్డిగారు మంజూరు చేసిన నిధులతో కార్యక్రమాలు చేస్తున్నారు కానీ కొత్తగా వారు మంజూరు చేసిన నిధులేమీ లేవని మనవిచేస్తున్నాను.

...

అలాగే ఏదైతే పట్టిసీమ ప్రాంతం గురించి మీరు అడుగుతున్నారో, దాని విషయంలో ముఖ్యంగా పట్టిసీమను మేం కడతాం, రాయలసీమకు నీళ్లు తీసుకొస్తామనే మాట

చెబుతున్నారు. దానికి మేమెవరం వ్యతిరేకం కాదు. ఏదైతే కార్యక్రమాన్ని మీరు చేయాలనుకొంటున్నారో అది పోలవరం ద్వారా సాధ్యపడుతున్నప్పుడు, దానిని ప్రక్కన పెట్టే కార్యక్రమం ఎందుకు చేస్తున్నారో, అందులో మీ ఉద్దేశం 22 శాతం ఎక్సెస్ అనేది, ఈ రోజు మాకు ఉన్న అనుమానం కాదు, అక్కడి ప్రజానీకమంతా చూస్తున్నారు, ఒక టెండర్‌ను స్వతహాగా 5 శాతం ఎక్సెస్ ఉందంటే ఎక్కువ వస్తే మళ్లీ రీటెండర్ పెడతారు. ఈరోజు ప్రభుత్వం నిస్సిగ్గుగా 6 పర్సెంట్ ఎక్సెస్ మీద టెండర్‌ను ఇవ్వడమే కాకుండా 16 పర్సెంటు బోనస్ కూడా ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నారు. అంటే 22 పర్సెంట్ ఎక్సెస్ ప్రజాధనాన్ని ఈ రకంగా లూటీ చేసే అధికారం మీకు ఎవరిచ్చారని అడుగుతున్నాను. అదే విధంగా ఈరోజు అక్కడ ఉన్న విషయాలు, ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఏదైతే ఫ్లడ్ ద్వారా వచ్చే వాటర్, స్వతహాగా అక్కడ ఉన్న మా గోదావరి రిజర్వాయర్‌లో కేవలం 13.64 మీటర్లు ఎత్తు ఉంటే, అది మాకు ప్రస్తుతం ఉన్న నీటి అవసరాలను తీర్చే విధంగా ఉంటుంది. అంటే 14 మీటర్ల పైనా మీరు మోటర్లను వేసే ఆలోచనతో ఉన్నారు. వాస్తవంగా అయితే మోటర్లను వేయాలి. కానీ రిజర్వాయర్‌లోకి వచ్చి 12.5 మీటర్ల దగ్గర మోటర్లను బిగించడానికి ఈరోజు వీళ్లు టెండర్లను కోట్ చేస్తున్నారంటే ఇది డెల్టా రైతులను మోసం చేయడం కాదా అని అడుగుతున్నాను. ఈ రకంగా టెండర్‌లోనూ అదేవిధంగా టెక్నికల్ యాస్పెక్ట్స్‌లోనూ ప్రభుత్వం పూర్తిగా రైతులను ప్రక్కన పెట్టి, కేవలం జేబులు నింపుకోవడం కోసం, ఈ పర్సంటేజ్ యొక్క పాపంలో డెల్టా రైతాంగాన్ని నాశనం చేస్తున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట): కనీసం పది నిమిషాలైన సమయం ఇవ్వకపోతే ఎట్లా సార్. అక్కడ ఉన్న రైతాంగం మనవి చేస్తున్న విషయాలేమంటే, పట్టిసీమ కార్యక్రమాన్ని వారు చేపట్టడం ద్వారా మా ప్రాంతానికి వచ్చే ఇబ్బంది – కోనసీమ ప్రాంతంలో ఉన్న వారికి ఇబ్బంది లేదు, డెల్టా రైతులకు ఇబ్బంది లేదనే మాటలను చాలా మంది చెబుతున్నారు. మా నాన్న గారి శిష్యులమని చెప్పుకునే గౌరవ సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు ఉన్నారు, వారు నాకు అత్యంత సన్నిహితులు. వారి నియోజక వర్గానికి వెళ్లి చూసినా, వారికి కూడా అక్కడి విషయాలు బాగా తెలుసు, వారితో మాట్లాడమనండి. ఈరోజు మా ప్రాంతంలో ఉన్న శాసనసభ్యులు, అక్కడ ఉన్న 5 లక్షల 16 వేల ఎకరాలు ఈరోజు ఆయకట్టుకు వస్తుంటే, నాలుగు పార్లమెంటు నియోజకవర్గాల్లో నేను ఒక్కడ్ని తప్ప మిగిలిన వాళ్లందరూ మీ పార్టీకి సంబంధించిన వాళ్లే. ఒక్కసారి వారి ప్రాంతాల్లో మీటింగులను పెట్టమనండి, పట్టిసీమ గోదావరి రైతుల నోట్లో మట్టి కొడుతున్న విషయాలను రైతుల దగ్గర అడిగి తెలుసుకోమనండి.

అంతర్వేది ప్రాంతంలో వాస్తవంగా అక్కడ ఉన్న వాటర్ టేబుల్స్ పడిపోతున్నాయి. గోదావరి సముద్రానికి దగ్గరయ్యే ప్రాంతంలో ఇది ఉంటుంది. ఆ సముద్రపు నీరు ఈ కెనాల్స్‌కి

సక్రమంగా ప్రవహించకపోతే, అక్కడ వాటర్ టేబుల్స్ పెరిగిపోయే పరిస్థితి ఉంటుంది. మొన్ననే అక్కడ ఉన్న అంతర్వేది, అంతర్వేది పాలెం, గొంది ఇటువంటి ప్రాంతాల్లో వాటర్ టేబుల్ పెరిగిపోయి, ఈ సెలయేటి నీళ్లు బయటకు రావడం వలన, అక్కడ ఉన్న ప్రాంతాల్లో నాలుగు వేల ఎకరాలు పంట సాగుకు అనుకూలంగా లేకుండా పోయింది. అటువంటి పరిస్థితుల్లో ఆర్‌డబ్ల్యుఎస్ డిపార్ట్‌మెంటు ద్వారా త్రాగునీటిని ప్రొవైడ్ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వాస్తవంగా ఈ సెలైన్ వాటర్ డెన్సిటీ ఎక్కువగా ఉండటం వలన, అది పైకి వచ్చే ప్రయత్నం చేస్తుంది. ఈ కెనాల్స్, ముఖ్యంగా మా ప్రాంతంలో నీరు సమృద్ధిగా ఇవ్వకపోతే, ఈ కెనాల్స్‌ను త్రవ్వడం వల్ల రీచార్జ్ అయ్యే ఫెసిలిటీ తగ్గిపోయినట్లయితే, మా ప్రాంతంలో ఉన్న భూమికి సెలయేటి నీళ్లు తగిలితే 10 సంవత్సరాల వరకు వ్యవసాయానికి అనుకూలంగా ఉండదనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

ఇటువంటి పరిస్థితుల్లో మేముండి, ఇవాళ ఒక్కసారి వెళ్లి అడగమనండి, మా ప్రాంతంలో నీటి కొరకు ఎటువంటి ఇబ్బందులను మేము పడుతున్నామో ఒక్కసారి కనుక్కోమనండి. ఇటువంటి పరిస్థితుల్లో కేవలం సీలేరు మీద ఆధారపడి ప్రతి సంవత్సరం అక్కడ నుంచి 50 టిఎంసీల వాటర్‌ను తెచ్చుకొని గోదావరి ప్రాంతంలో ఉన్న మేము కూడా కాలం గడుపుకునే పరిస్థితి. అటువంటి పరిస్థితుల్లో మా రైతుల భూములు నెర్రెలు కొట్టేస్తుంటే, ఇటువంటి తప్పుడు కార్యక్రమాలను చేస్తూ కేవలం డబ్బు సంపాదనే ప్రధాన ధ్యేయంగా భూములను అక్కడున్న నీటిని రాజధానికి తీసుకెళుతూ, రాజధాని దగ్గర రియల్ ఎస్టేట్ చేయడం కోసం, అలాగే వాటికి కావాల్సిన డబ్బును 22 పర్సెంట్ ఎక్సెస్ ద్వారా.. (మైక్ కట్ అయ్యింది)

గౌరవ సభాపతి ః విష్ణుకుమార్ రాజు గారూ..

(తమ సభ్యుడు శ్రీ చిర్ల జగ్గిరెడ్డికి మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: Please conclude. లాస్ట్ మినిట్ . ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి ః ఏడు నిమిషాలు కూడా కాలేదు సార్.

MR.SPEAKER: You have taken 15 Minutes time.

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి(కొత్తపేట) ః అధ్యక్షా డెల్టా ప్రాంత రైతుల కష్టాల గురించి చెబుతుంటే వినము అంటే ఎట్లా సార్? ఆ ప్రాంత ఓట్లతోనే అధికారంలోకి వచ్చామని చెబుతారు.

అటువంటిది ఆ ప్రాంత రైతుల కష్టాలు మీకు పట్టవా సార్? ఈ ప్రభుత్వం.. (మైక్ కట్ అయ్యింది)

గౌరవ సభాపతి : విష్ణు కుమార్ రాజు గారు ప్లీజ్..

(అంతరాయం)

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా ఇంత సేపు ఆ టెండర్లు పర్సెంటేజ్ ఎక్కువైయ్యిందని..

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం దగ్గరకు చేరుకొని తమ సభ్యుడు శ్రీ చిర్ల జగ్గిరెడ్డికి మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరడం ద్వారా సభలో అంతరాయం ఏర్పడింది)

MR.SPEAKER: Please go back to your seats. దయచేసి కూర్చోండి. Last minute please.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నుండి బయలుదేరి వారి స్థానాల్లో ఆసీనులయ్యారు)

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి(కొత్తపేట) : అధ్యక్షా ఏదైనా ఒక విషయం మాట్లాడితే ప్రతిపక్షాలు కేవలం వ్యతిరేకంగానే మాట్లాడతారనే ధోరణిని ప్రక్కన బెట్టి ఈ రోజు జరుగుతున్న ఈ విషయాల పైన కూడా మీరు ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత మీ మీద ఉందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా కోరుతున్నాను. మరి ఏదైతే డెల్టా ప్రాంత రైతులు, ఇప్పటి వరకు చాలా వరకు అణకువగా ఉన్నారు. ఇంతకు ముందు గిట్టుబాటు ధర లేక మా రైతులు క్రాప్ హాలిడేని ప్రకటించారు. మళ్లీ ఈరోజు పట్టిసీమ కార్యక్రమాన్ని మీరు తీసుకొని పోలవరం కార్యక్రమానికి సమాధి రాయిని వేస్తున్నారు. ఇదే జరిగితే మీరు ఏదైతే గతంలో తప్పుడు కార్యక్రమాలను అవలంబించడం వలన ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా ఈ అసెంబ్లీలో లేకుండా పోయిందో అదే పరిస్థితి వీరికి కూడా దాపురిస్తుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

గౌరవ సభాపతి : దయచేసి ముగించండి ప్లీజ్..

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట): అధ్యక్షా మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ విజన్ 2020-29 అని చెప్పారు. మేము అడుగుతున్నాము విజన్ 2020-29ని ఎంత మంది ఈ అసెంబ్లీలో ఉన్న శాసన సభ్యులు చూస్తారో నాకు తెలియదు గానీ, ఈ పట్టిసీమ కార్యక్రమంలో

అవినీతి విజన్‌ని మాత్రం ప్రజలందరూ చూస్తున్నారు, అన్ని విషయాలపైన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీ పైన ఉంది. రూ.300 కోట్లు బొక్కిన వారెవరైతే ***ఉన్నారో ఆ *** బయట పెడతామని చెబుతున్నారు. గతంలో రూ.2 కిలో బియ్యం, పనికి ఆహారం పథకం బియ్యాన్ని *** తినేసింది ఎవరు? తప్పనిసరిగా అటువంటి *** ఒన్ టు టు పర్సెంట్ *** ఎవరు ఉన్నారో ఈ ప్రభుత్వం బయట పెట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. (మైక్ కట్ అయ్యింది)

గౌరవ సభాపతి : విష్ణు కుమార్‌రాజు గారూ..

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు(విశాఖపట్నం-నార్త్) : అధ్యక్షా, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సాహసోపేత నిర్ణయాన్ని తీసుకొని, పట్టిసీమ ప్రాజెక్టుకు ఇనాగురేషన్ చేసినందుకు మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. ఈ మధ్య సిఎం గారు కూడా నా వైపు చూడటం మానేశారు. వారు పేపర్లు ఏవో చదువుతున్నారు. మేము భారతీయ జనతా పార్టీ తరఫున రాయలసీమ ప్రాంతానికి టూర్‌గా వెళ్లినప్పుడు అనంతపురం జిల్లాలో పర్యటించాము. అక్కడ చూస్తే నిజంగా మనసు గుండె పిండేసే పరిస్థితులను మేము చూశాము. ఎంత ఘోరమంటే వారికి త్రాగడానికి నీళ్లు లేవు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు, మూడు రోజులకు ఒక్కసారి స్నానం చేసే పరిస్థితి ఉంది. అక్కడ ఆ సిట్యువేషన్‌ని చూసి తర్వాత రాష్ట్రంలో ఉన్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఒక బృందాన్ని నియమించమని మేము కోరడం జరిగింది.

...

భారతీయ జనతా పార్టీ తరఫున కూడా రేపటి రోజున ఒక టీమ్ న్యూఢిల్లీకి వెళ్తోంది. మా పార్టీ తరఫున కూడా ఒక స్పెషల్ టీమ్‌ను ఏర్పాటుచేసి ఏదోఒక విధంగా రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు కూడా సహాయసహకారాలందించుకోవాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా రాయలసీమ ప్రాంతానికి న్యాయం జరగాలని మేం కూడా కోరుకుంటున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో, Sir, I really don't understand as to why these people are commenting that the tender has been allotted for more percentage. వాస్తవమేమిటంటే, 16.9% which is excess over 5% of the standard limits will be paid only after completion of the project after one year. This is very very important. The people are being just simply misguided by saying that it is 22% excess. 16.90 percent will be paid only after completion of the project within the specified time of one year.

*** Expunged as ordered by the Chair

కానీ, ఇటువంటి strict vigilant conditionsతో టెండర్ కోట్ చేయడం కూడా చాలా సాహసోపేతమైన నిర్ణయంగా మనం భావించాలి. It is not a simple job. But, still the Government has done an excellent job and I appreciate the Government for taking this type of initiation. It is not the issue of spending Rs. 1300 crore or Rs. 1400 crore. Money is not an issue here. Few hundred crore is not an issue . Even if it is excess by another five percent also, the work has to be commenced and the water for Rayalaseema has to be supplied. because the project for Polavaram may take five years. But, if. this project is completed in one year, we are going to give water to Rayalaseema three years in advance. These people are forgetting this and they are simply making comments. It will not be appreciated by educated people Sir.

**(సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల చేత చప్పట్లు వినిపించాయి)**

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

ప్రతి ఒకరు రాజకీయ స్వార్థంతో ఆలోచనే చేస్తారు తప్ప, ప్రభుత్వం ప్రజా సంక్షేమం గురించి చేస్తున్న కార్యక్రమాలను అభినందించకపోవడమనేది దురదృష్టకరమైన పరిణామం. మన రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉందనే ఆలోచన చేయనవసరం లేదు. రాష్ట్రానికి సంబంధించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహాకారానిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన నిధులను కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందనే నమ్మకం మాకుంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన నిధులను కేంద్రం సమకూరుస్తుంది. కాబట్టి ఎవరు చింతించనవసరం లేదు. తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితి లోనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేస్తుంది. అందులో ఎటువంటి అనుమానం లేదు. ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని మనం స్వాగతించాలి. ముఖ్యంగా ప్రతిపక్షం కూడా ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరముంది. ప్రభుత్వం ఎక్కడైనా తప్పటడుగు వేసే ప్రయత్నం చేస్తే తప్పనిసరిగా ప్రతిపక్షం విమర్శించవచ్చు. ఆ అవకాశం ప్రతిపక్షానికి ఉంది.

The Godavari Water Dispute Tribunal Bachawat Commission stated that from the day of approval of Polavaram Project by CWC which was already proved in 2009. Maharastra and Karnataka can use their share of 35 T.M.C. of water, out of 80 T.M.C. being transferred from Godavari to Krishna irrespective of completion of the Project. Even if A.P. has not completed the project, the Karnataka and Maharastra cannot be denied about their right to use their 35 T.M.C. of water in Krishna. This makes it essential to support the flood base projects in Krishna river by supplementing from flood waters of Godavari. The early completion will help Rayalaseema, which is most deficit and drought prone area in the state. The huge quantity of water averaging to 2500 -3000 T.M.C. is gong to see every year for the last 25 years sir.

MR SPEAKER: Please conclude Vishnu Kumar Raju garu............

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా, నాకు కూడా చిన్న ఇబ్బంది ఉంది. సభలో సభ్యులు మాట్లాడేందుకు ఎక్కువ సమయాన్ని ఇటు ప్రతిపక్షానికి అటు అధికారపక్షానికి ఇస్తున్నారు. కానీ, నాకు మాట్లాడేందుకు మాత్రం తక్కువ సమయాన్ని ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: రాజు గారు మీరు ఎంత సమయం కావాలని కోరారు?

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్): ఐదు నిమిషాల టైం కావాలని కోరాను. త్వరగా ప్రసంగాన్ని ముగిస్తాను.

అధ్యక్షా, 2008వ సంవత్సరం నుండి 2014వ సంవత్సరం వరకు అందుబాటులో ఉన్న లెక్కలను పరిశీలించినట్లైతే, యావరేజ్‌గా సుమారు 2,900 T.M.C. of water which is being wasted,అందులో నుంచి కేవలం 80 టి.ఎం.సి. నీటిని బదిలీచేసి రూ.1300.00 కోట్లు ఖర్చుచేసి మూడు సంవత్సరాలకంటే ముందే రాయలసీమ ప్రాంతానికి ప్రభుత్వం నీరిచ్చే ప్రయత్నం చేస్తుంటే, ఎందుకు ఉలుకుపాటో అర్థం కావడం లేదు. ప్రతిపక్షపార్టీ సభ్యులు ఎందుకు ఉలుకుపాటు పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. నిజంగానే నాకు ప్రతిపక్షనేత హోదా ఉన్నట్లైతే, తప్పనిసరిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తాను.

అధ్యక్షా, ప్రభుత్వం మంచిపనులను చేసినప్పుడు ప్రతిపక్షం కూడా అభినందించాల్సిన అవసరముంది. ఒకవేళ ప్రజలకు గానీ, ప్రతిపక్షపార్టీకి గానీ, ప్రతిపక్షపార్టీలో ఉన్నటువంటి సభ్యులకు గానీ ఏమైనా అనుమానాలుండి, క్లారిఫికేషన్స్ కావల్సినప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వం సంబంధిత అధికారులను పిలిపించి అనుమానాలను నివృత్తి చేయొచ్చు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమానికి మా పార్టీ తరఫున పూర్తి సహాయసహకారాన్ని అందిస్తుంది.

మిస్టర్ స్పీకర్: బుచ్చయ్య చౌదరి గారు, మీరు మాట్లాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా............

(ఆ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తోందో కూడా చెప్పండి విష్ణుకుమార్ రాజు గారు అంటూ ప్రతిపక్షపార్టీ సభ్యురాలు, శ్రీమతి ఆర్.కె.రోజా గారు అన్నారు)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారు, మాట్లాడండి.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పమని ప్రతిపక్షపార్టీ సభ్యులు నన్ను వత్తిడి చేస్తున్నారు. ఒక విషయం మాత్రం వాస్తవం. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు. భారత ప్రధానమంత్రి గారైన శ్రీ నరేంద్ర మోది గారు బాధ్యతలు స్వీకరించిన 36 గంటల సమయంలోనే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపేందుకు అవసరమైన ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారు. పోలవరం ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా ప్రకటించి, ఆ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందనే విషయాన్ని ప్రతిపక్షపార్టీ సభ్యులకు ముందుగా తెలియజేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయడానికి, నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు, the project works will not be stopped for want of funds.

ముఖ్యమైన అంశం పైన మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ గోర్లంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్) : అధ్యక్షా, నేను అందరికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. నేను రాజకీయం గురించి మాట్లాడటం లేదు. టెక్నికల్‌గా, సాంకేతికంగా ఈ ప్రాజెక్టు గురించి, గోదావరి గురించి ఒకసారి మాట్లాడడానికి సానుకూలంగా వినమని మాత్రం నేను ప్రతిపక్షపార్టీ సభ్యులకు విన్నవిస్తున్నాను.

శ్రీ డి.రాజ(తుని): అక్కడ కూడా చెప్పండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్): ఏమి, మీరు వినరా? మీ నాయకుడు యువకుడు, కుర్రాడు. చాలా నేర్చుకోవాలి మీ నాయకుడు. సమయం వృథా చేయడం కాదు, చెప్పే విషయాలను వినే ప్రయత్నం చేయండి. ఆవేశం వల్ల ఏమి కాదు, కుర్రతనం వద్దయ్యా, నేర్చుకునేందుకు ప్రయత్నించండి. తెలుసుకునేందుకు ప్రయత్నించండి.

MR SPEAKER: Please address the Chair, Buchaiah Chowdary garu............

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి-రూరల్): అధ్యక్షా, 55 సంవత్సరాలుగా గోదావరి ఒడ్డున రాజమహేంద్రవరం కేంద్రంగా ధవళేశ్వరం ఆనకట్ట మీద ఆటలాడుకున్న రోజు దగ్గర్నుంచి కూడా గోదావరి నది చరిత్రను సవినయంగా తెలుసుకున్న వ్యక్తిగా నాలుగు మాటలు

చెప్పడానికి అవకాశం ఇవ్వమని మిమ్మల్ని కోరుకుంటున్నాను. అంతేకాదు, నేను ఐదవ పర్యాయం శాసనసభలో సభ్యుడిగా ఉన్నాను. ఇదే శాసనసభలో, ఇదే బిల్డింగ్‌లో నేను మొట్టమొదటిసారిగా శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసి ఎమ్మెల్యేగా సభలో అడుగుపెట్టాను. ఇదే సభలో అనేక ఆరోపణలు, ప్రత్యారోపణలను మనం చూశాం. తెలుగుగంగ ప్రాజెక్టుకు రూపకల్పన చేసిన కేంద్రం ఇది. అదే విధంగా ఆనాడు తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో అడ్డుపడటానికి కూడా కేంద్రం ఇదే. అన్ని అంశాల్లో ఒకసారి లోతుగా ఆలోచిద్దాం. ఎందుకంటే, నాకు ఉత్సాహం ఎక్కువ. చాలా ప్రాంతాలను నేను తిరిగాను. ఎగువ కృష్ణా నది విషయంలో పైనుంచి క్రింది వరకు కూడా నేను అనేక పర్యాయాలు చూసుకుంటు వచ్చాను. అదే విధంగా కర్ణాటక రాష్ట్రంలోని ఆల్‌మట్టి ప్రాజెక్టు గానీ, నారాయణపూర్ ప్రాజెక్టు గానీ, అప్పర్ కృష్ణానదిలో నిర్మిస్తున్న ప్రాజెక్టులు గానీ, చివరకు రోడ్ బ్రిడ్జిలకు కూడా ఏ విధంగా చెక్‌డ్యామ్‌లను నిర్మిస్తున్నారో చూసి వచ్చాను. ఈమధ్యే తుంగభద్ర ప్రాజెక్టు నుంచి మన ప్రాంతానికి వచ్చే నదినంతా చూసివచ్చాను. కర్ణాటక రాష్ట్రంలో ఏవైతే నిర్మించబడ్డాయో ఆ ఎత్తిపోతల పథకాల ద్వారా నదిలో మనకొచ్చే నీరును కూడా ఎత్తితోడుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్న పరిస్థితిని కూడా చూసి వచ్చాం. దాని పర్యావసానంగా రాయలసీమ ప్రాంతంలో ఏ విధంగా నీటికి ఇబ్బందులపాలౌతున్నామో అందరికి తెలిసిన విషయమే. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులెటరీ వచ్చిన తరువాత కూడా నీటిని సక్రమంగా మనం నిల్వచేసుకునే పరిస్థితి లేని కారణంగా ఏవిధంగా మనం ఇబ్బంది పడుతున్నామో కూడా అందరికి తెలిసిందే. వీటన్నిటి పర్యవసానంగా ముఖ్యంగా గోదావరి నది. ఇవాళ చాలా మంది మాట్లాడుతున్నారు. మా కామ్రేడ్ విశ్వేశ్వర రెడ్డి గారు చాలా విషయాలను మాట్లాడారు. కానీ, తమ్ముడూ, ఒకసారి నేను గోదావరి గురించి నీకు కూడా చెప్పాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్: బుచ్చయ్య చౌదరి గారు, Please address the Chair. Please do not talk to them.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్): వారు ప్రస్తావించిన అంశం గురించి చెబుతున్నాను. మాతోటి సభ్యులు జగ్గిరెడ్డిగారు మాట్లాడిన దానిపై వివరణకూడా నేను చెప్పాలి. గోదావరిలో నీటిప్రవాహాలు ఏవిధంగా ఉన్నాయి, ఏ నెలలో ఎంత నీరు ప్రవహిస్తుందనే విషయాలు తెలిసీ తెలియకుండా మాట్లాడడం సరైంది కాదు. అసలు నీటి అవసరాలు ఎలా ఉన్నాయంటే, సెంట్రల్, ఈస్టర్న్ వెస్టర్న్ డెల్టాలకు కలిపి 15,000 క్యూసెక్కులు నీరు సరిపోతుంది. అదేవిధంగా ఎగువున ఉన్న తాటిపూడి, పుష్కరవంటి ఎత్తిపోతల పథకాలకు చెందిన 5,000 క్యూసెక్కుల నీటిని కలుపుకొని మొత్తం 20,000 క్యూసెక్కుల నీరు మాకు అవసరం. అదికూడా ముఖ్యంగా జూన్ నెలలో నారుమళ్లు పోసే సమయానికి తప్పనిసరిగా 4,000 క్యూసెక్కుల నీరు కావల్సి వస్తోంది. సర్ ఆర్థర్ కాటన్ దొర గారు ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్ట కట్టిన దగ్గర నుండి ఈరోజు వరకు ఇంజనీరింగ్

అధికార్ల వద్ద వివరాలున్నాయి. చరిత్ర చూసినట్లైతే, ఏరోజున ఎంత వాటర్ సముద్రం పాలైంది, వరదలు ఎప్పుడొచ్చాయన్న వివరాలు తెలుస్తాయి. ఈరోజుకీ 5,000 క్యూసెక్కులను కూడా సీలేరు నుండి తీసుకొని వ్యవసాయానికి వాడుకొనే పరిస్థితి మార్చి నెల్లో కనిపిస్తోంది. కానీ జూన్ మొదటి వారం మొదలు కనీసం 50,000 నుండి 36,00,000 క్యూసెక్స్ నీరు దాదాపు 130 రోజులపాటు ప్రతినిత్యం సముద్రం పాలై పోతున్నాయి.

...

వర్షాభావం ఉన్న సంవత్సరంలోనూ కూడా గోదావరి నుండి 3,000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తున్నాయన్న విషయాన్ని దయచేసి అందరూ గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కృష్ణా డెల్టా కింద 13,00,000 ఎకరాల భూమి సాగుబడి అవుతోంది. నేను అక్కడ పుట్టిన వాడిగా నాకు గతానుభవం ఉంది. అప్పట్లో జూన్, జులై నెలల్లో నారుమళ్లు పోసుకొని వ్యవసాయం మొదలుపెట్టేవారం. తరువాత, తరువాత నీరందక ఆ పొలాలన్నీ అమ్ముకొని వలసలు పోయే పరిస్థితి వచ్చింది. ఈరోజున్న పరిస్థితి ఏమిటంటే, ఎగువ కృష్ణానదిపై ప్రాజెక్టుల నిర్మాణం జరిగిన తరువాత నీరు ఎప్పుడు వస్తుందటే శ్రీశైలం జలాశయం నిండి రాయలసీమ ప్రాంతానికి నీరు వదిలి augmentation ఐన తరువాతనే నాగార్జునసాగర్ లోకి నీరు వస్తుంది. నాగార్జునసాగర్ నుండి పులిచింతల ప్రాజెక్టుకు నీరెప్పుడొస్తుంది? చివరకు బకింగ్‌హాం కెనాల్ కింద డిసెంబర్ నెలలో కూడా నాట్లు పడటం లేదన్న విషయాన్ని ఒక్కసారి గమనం లోకి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

ఏదైతే జులై మొదటి వారం నుండే నిత్యం యాభైవేల నుండి లక్షల క్యూసెక్కుల నీరు సముద్రానికి వెళుతుండగా జులై, ఆగస్ట్, సెప్టెంబర్, నెలలు మరియు అక్టోబర్ మొదటి వారం వరకు అంటే 100 రోజులపాటు రోజుకు 8,500 క్యూసెక్స్ పరిమాణంతో రోజుకు 20టిఎంసీల నీరు వాడుకోగలం. మాపంటలు ఎండితే మేము ఊరుకుంటామా? చంద్రబాబునాయుడు గారిని అడుగుతాం. మా పంటలు పోవాలని మేము కోరుకోం. మా ప్రజలు నష్టపోవాలని మేం కోరుకోం. కానీ వృథాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని లిఫ్ట్‌చేయడానికి అభ్యంతరం ఏమిటని నేను తమద్వారా వారిని అడుగుతున్నాను.

మా మిత్రులు మాట్లాడుతూ, పోలవరానికి గండి కొడతారని అంటున్నారు. నేను వారికి ఒకటే చెబుతున్నాను. సీమాంధ్ర బాగుపడాలన్నా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలి. అందుకు మేము కట్టుబడి ఉన్నాం. ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ కట్టుబడి ఉన్నారు. కానీ, ఆ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు ఎంత సమయం పడుతుందంటే..

(ఈసందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులు, ఒక రైతు గుండె ఆగి మరణించారు అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : ఓకే..

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి-రూరల్) : నేను రాజకీయ వివాదాల్లోకి వెళ్లడం లేదు కొంచెం సమయం ఇవ్వండి అధ్యక్షా, రైట్ బ్యాంక్ కెనాల్ పనులు 68 శాతం పూర్తయ్యాయి. రెండు Architects, మరికొంత పని కొరవ ఉంది. దానికి కూడా 12,472 ఎకరాలు సేకరించాల్సి ఉండగా, 83శాతం ఇప్పటికే సేకరించడం జరిగింది. ఇటీవల మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కలుగజేసుకొని మిగతా భూమి కూడా సేకరించగలిగారు. దాదాపు నూరుశాతం భూసేకరణ పూర్తవుతోంది. ఆరోజున జలయజ్ఞంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు head works ఎక్కడా కట్టలేదు. కేవలం కుడి ఎడమ కాలువలకు మాత్రమే ఖర్చు పెట్టారు.

ఎడమ కాలువ పనులు కేవలం 58 శాతం మాత్రమే పూర్తయ్యాయి. కేంద్ర ప్రతిపాదిత జాతీయ ప్రాజెక్టు హోదాతో పూర్తిగా నిధులు అందుకొని ప్రాజెక్టు పూర్తిచేసేందుకు head works guaranteeగా power backతోసహా నాలుగు నుండి అయిదు సంవత్సరాలు పడుతుంది. ఇది నా అనుభవంతో చెబుతున్నాను. ఒక బ్యారేజీని రిపేర్లు చేసి పునరుద్ధరించేందుకు మాకు రెండు సంవత్సరాల సమయం పట్టింది. నాలుగైదు సంవత్సరాలుగా కరువు కాటకాలకు వేలకోట్లు రూపాయలు ఖర్చుపెడుతున్నాం. రాయలసీమలో పశువుల మేతకై ఎండుగడ్డికి కూడా ఇబ్బంది పడుతోన్న పరిస్థితి మనకు కనపడుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో నిలువ సామర్థ్యం రాయలసీమలో కొంతవరకు ఉండగా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో కొంతవరకు ఉంది. మా దగ్గర లేదు. పోలవరం ప్రాజెక్టులో ఎక్కడా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లేదు. కుడి ఎడమల కాలువల కింద ఒక్క టిఎంసీ నీరు కూడా నిలువ కెపాసిటీ లేదు. పాండ్ కెపాసిటి కేవలం మూడు టిఎంసీలు మాత్రమే. అదేవిధంగా ధవళేశ్వరం దగ్గర మా పాండ్ కెపాసిటి మూడు టిఎంసీలని ఒక్కసారి అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

దాని పర్యవసానంగా ఒక్కరోజులోనే 30వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరగా, ఒక్కరోజుకే పాండ్ నిండిపోయి బ్యారేజి నుండి సముద్రానికి నీరు వెళ్లిపోతుందన్న విషయాన్ని దయచేసి అర్థం చేసుకోవల్సిందిగా తమద్వారా కోరుతున్నాను. 30వేల క్యూసెక్కుల నీరు వస్తేనే పాండ్ నిండి 13.67మీటర్స్‌గా FRL ఉంటుంది. మా crest level 10.67 ఆస్థాయికి మించి నీరు ఉంటే కానీ కాలువలలోకి నీరు మరలదు. FRLకు పైబడిన ప్రతి అంగుళం నీరు వృథాగా సముద్రం పాలౌతోంది. కేవలం వంద రోజుల్లోనే నీరు వినియోగించుకునేందుకు ఈ ప్రాజెక్టు ఉంటుంది. Augmentation is not permanent. It is not substitution to polavaram. పోలవరానికి substitute కాదు, కాదు, కాదు. కేవలం నాలుగైదు సంవత్సరాల పాటు కరువు కాటకాల బారినుండి రక్షణ కల్పించడం కోసం మనం రూ.1300కోట్లతో augmentation చేస్తున్నాం.

అందులోనూ నిర్మాణం చేయాల్సిన కుడి కాలువ ఉందన్న విషయం మర్చిపోకండి. అంతేకానీ మారైతులను మేము అన్యాయం చేసుకోడానికి కాదు. మేము నిన్న ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పాం జూన్, జులై నెలల్లో మాకు నీరు కావాలి. ఎట్టి పరిస్థితుల్లోను పంప్స్ రన్‌చేయడానికి వీలు లేదు. ఆరెండు నెలలు పుష్కలంగా నీరుండాలి. తిరిగి మాకు డిసెంబర్ నెల తరువాత నీటి ఎద్దడి తలెత్తుతుంది. కేవలం సార్వాకు గానీ, దాల్వాకు గానీ నీటి ఎద్దడి తలెత్తకుండా ఆ నూరు రోజుల్లోనే నీరు మళ్లింపు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా స్పష్టంగా కోరాము.

అదేవిధంగా ఈరోజు టెండర్స్ గురించి చెబుతున్నారు. గతంలో జలయజ్ఞంలో ఈపీసీ పథకం cap పెట్టి 5శాతం అన్నారు. కానీ అటుతరువాత 30వేల కోట్లు రూపాయలు అదనంగా ఎందుకు escalation charges చెల్లించారు అని అడుగుతున్నాను. మీరు cap పెట్టి 5 శాతం ఆపితే, 30వేల కోట్ల రూపాయలు చెల్లింపులు చేసిన ప్రాజెక్టులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మీరు చెప్పినట్లు అంచనాల నీటిపారుదలతో భూమి సాగులోకి రాలేదు. ఎందుకు 30వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చయ్యాయి? మిత్రులు చెబుతున్నట్లు five percent ఏదైతే ఉందో, cap limit తీసి మీరు సంవత్సరం లోపల పనులు చేసినట్లైతే మీకు 17 percent వస్తుంది. ఆతరువాత 7.5 శాతం Deposits already ఆపుతారు. 17+7= 24 .5 percent almost bills ఆపుతున్నారు. సంవత్సరం లోపల పనులు పూర్తి కాకపోతే, 24.5 శాతం కూడా ప్రభుత్వానికి దగా పడిపోతోంది. అంటే 1/4 వంతు ప్రభుత్వానికి తగ్గిపోతుంది. అది ఎందుకు మీరు గమనం లోకి తీసుకోరు? మీ అనుభవాలు, గతంలో మీరు చేసిన నిర్వాహకాలు అన్నీ దృష్టిలో ఉంచుకొని ఏదో టెండర్స్‌లో కుంభకోణాలు జరిగిపోతున్నాయంటూ అపవాదులు వేస్తున్నారు.

మీరు టెండర్స్ ఎందుకు వేసుకోలేదు. అన్నీ టెండర్స్ ఆన్‌లైన్స్‌లోనే కదా ఉంచింది? అటువంటప్పుడు ఎందుకేయలేదు. ఎల్‌అండ్‌టీ కంపెనీ ఎందుకు తక్కువగా వేయలేకపోయింది? ఇవన్నీ ఆలోచించుకోకుండా అపార్ధాలు సృష్టిస్తున్నారు. సభ్యులు జగ్గిరెడ్డి గారు కుంభకోణాలంటూ మాట్లాడారు. ఎందుకంటే ఆ ప్రభుత్వాలకు అలవాటు కనుక. ఆరోజున గోదావరి డెల్టా ఆధునీకరణ అంటూ 3వేల కోట్ల రూపాయలు శాంక్షన్స్ ఇచ్చి ఎక్కడైనా సివిల్ వర్క్స్ చేశారా? అందులో నష్టం వస్తుందని చేయకుండా మట్టి త్రవ్వినట్లు త్రవ్వీ బిల్లులు పాస్ చేసుకుని దోపిడి చేసుకున్నారు. పాపం వాళ్లకు బాగా అనుభవం.

Granitesలో ఎలా దోచుకోవాలో, వేసిన కరకట్టలు అప్పుడే ఎందుకు కొట్టుకుపోతున్నాయో జగ్గిరెడ్డిగారు సమాధానం చెప్పాలి. అదే తెలుగుదేశం హయాంలో చంద్రబాబునాయుడు గారి, ఎన్‌టి.రామారావు గారి హయాంలో ఎగువ ధవళేశ్వరం పైన

విఘ్నేశ్వరం నుండి, పోలవరం నుండి ధవళేశ్వరం దగ్గర నుండి పురుషోత్తమ పట్నం వరకు మేము బండ్స్ వేయించాం.

(బెల్ )

మేము నిర్మించిన బండ్స్ ఎక్కడైనా పాడైపోయాయా అని అడుగుతున్నాను. మీరు చేసిన పనులు ఎందుకు నాసిరకంగా ఉన్నాయి అని నేను అడుగుతున్నాను. నేను విజ్ఞప్తి చేసేది ఏమనగా గతంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఎందుకిచ్చారండి? వారు పనులెందుకు పూర్తిచేయలేదు? ఈరోజు మొబిలైజేషన్ అడ్వాన్సుగా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. ఇంజనీరింగ్ స్కిల్ కావాలి. ఈరోజు 30 పంప్స్‌తో Latest technologyతో పూర్తి చేయాలంటే technology కావాలి. టెక్నాలజీ కావల్సిన సందర్భంలో గ్యారంటీగా cost escalation ఉంటుంది. ఇవన్నీ లెక్కలోకి తీసుకోకుండా ఏవో పాతవాటినన్నిటినీ తీసుకొచ్చి, ఈ ప్రాజెక్టును ఆపడం సరైంది కాదని తెలియజేస్తున్నాను.

...

చివరిగా అధ్యక్షా, రాయలసీమకు న్యాయం జరగాలి. కృష్ణా డెల్టాలో సకాలంలో నాట్లు పడాలి. వృథాగా పోయే మా నీటిని మేం ఇస్తాం. At the same time మా గోదావరి డెల్టాకు కూడా ఎట్టి పరిస్థితిలోనూ నష్టం చేసుకోము. ఆ మిగులు జలాలు ఇచ్చేందుకు అడ్డు పడవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి అర్థం చేసుకోండి. (ప్రతిపక్ష సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి గారిచే అభ్యంతరం)

భూమా నాగిరెడ్డిగారూ మీకు నీళ్లు వద్దంటే, మీకొక నమస్కారం. నిన్న చంద్రబాబునాయుడుగారు దేవుడిలాగా వచ్చి 16 టి.ఎం.సీ.ల నీళ్లు రాయలసీమకు ఇవ్వడం మూలాన కనీసం తాగడానికైనా నీళ్లు వచ్చాయి. ఇవన్నీ మర్చిపోకండి. ఎందుకు అడ్డుపడతారు? మంచి పనులను సమర్థించండి. దీంట్లో ఏదో ఉందని అనుకొని మీరు అపోహలు సృష్టించొద్దు.

దయచేసి చివరగా ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. పార్టీల మధ్య రాజకీయ వైరుధ్యాలుంటాయి. అంత మాత్రాన తప్పనసరిగావిభేదించాల్సిన అవసరం లేదు. కొన్ని సందర్భాల్లో అంగీకరించాల్సిన అవసరముంటుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం తప్పదు. మీరు ప్రతిపక్షంగా లాభం పొందాలని, మీ పార్టీ బలపడాలని, మీరు ప్రజల్లోకి వెళ్లాలని ఆశిస్తారు, తప్పు లేదు. ప్రభుత్వపరంగా మా ప్రయత్నం మేం చేస్తాం. అధికారంలోకి వచ్చాము గనుక పనులు చేసి, పదిమందికి న్యాయం జరగాలని, రాష్ట్ర ప్రజలకు న్యాయం చేకూరేలా సాగునీరు, తాగునీరు ఇవ్వాలని మా ప్రయత్నం మేం చేస్తాం. దానిని అనవసరమైన వివాదాల్లోకి లాగకండి. దయచేసి ఇది మంచి ప్రాజెక్టు. ఇంతకంటే..

మిస్టర్ స్పీకర్ః దయచేసి పూర్తి చేయండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్) : చివరిగా ఒకే మాట. డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉండగా, శ్రీ మైసూరా రెడ్డిగారు కూడా వారితో పాటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాళ్లిద్దరూ ఇదే సభలో పోరాటం చేశారు. మిగులు జలాలూ, మిగులు జలాలూ అని కర్ణాటక రాష్ట్రానికి షేర్ ఇచ్చారు. ఆ మిగులు జలాల వల్ల ఆల్మట్టి వంటి ప్రాజెక్టులు రావడం వలన మనం నష్టపోయాం. మళ్లీ ఇవాళ అంతర్రాష్ట్ర వివాదాలు అని చెప్పి ఆ రాష్ట్రాలలాగే ఈ ప్రాజెక్టును కూడా గండికొట్టే ప్రయత్నం చేయవద్దని మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

(సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: ఈ 344 రూలుపై జరుగుతున్న చర్చకు మంత్రిగారు సమాధానం చెప్పే ముందు ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తారు. (శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారినుద్దేశించి) మీగురించి మంచిగానే మాట్లాడారు, ఏమీ రిమార్క్స్ చేయలేదు, దయచేసి కూర్చోండి. I will answer it. కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, నేను మాట్లాడబోయేది ఈ సబ్జెక్టు మీద కాదు. ఈ సబ్జెక్టు మీద మీరు తరువాత అవకాశం ఇవ్వండి. మీరు సమయం ఇచ్చాక సమాధానం చెబుతాను. మంత్రిగారు కూడా ఉన్నారు, మాట్లాడతారు.

అంగన్‌వాడీ వర్కర్స్‌కు ఒక అప్పీలు చేస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో అంగన్‌వాడీ వర్కర్స్ అంతా ఆందోళన చేయడం, ఈరోజు హైదరాబాదుకు వచ్చి demonstrate చేస్తున్నారు. ప్రభుత్వానికి కూడా కొన్ని ఆర్థిక ఇబ్బందులున్నాయి. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పట్ల ఈ ప్రభుత్వం సానుకూలంగా ఉంది. తొందరలోనే వాళ్లని పిలిపించి మాట్లాడతాం. వాళ్లతో మాట్లాడి, వాళ్ల సమస్యలను పరిష్కారం చేయడానికి అన్నివిధాలా సహకరిస్తాం. (అధికార పక్ష సభ్యుల చప్పట్లు) కాబట్టి దయచేసి ప్రతిపక్ష సభ్యులు కూడా అనవసరంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అంతా కూడా తెలంగాణ పోలీసు వాళ్లు మెయింటెయిన్ చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధం లేదు. కాబట్టి, దయచేసి అర్థం చేసుకొని మీరు కూడా సహకరించండి. ఒకవేళ ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే తెలంగాణ పోలీసులవల్లే జరుగుతుంది తప్పితే అది ఆంధ్రప్రదేశ్ పోలీసుల వల్ల కాదు. దయచేసి మీరు అర్థం చేసుకొని ఆందోళనను విరమించండి. మిమ్మల్ని పిలిపించి, మీతో మాట్లాడి తప్పకుండా మీకు న్యాయం చేస్తామని మరొక్కసారి అంగన్‌వాడీ వర్కర్స్ అందరికీ అప్పీలు చేస్తున్నాను అధ్యక్షా. (అధికార పక్ష సభ్యుల చప్పట్లు)

(సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః సూర్యారావుగారూ దయచేసి కూర్చోండి. జగన్మోహన్ రెడ్డిగారూ do you want to make a comment on Rule 344?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అవును అధ్యక్షా.

MR. SPEAKER: Few minutes only.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః ఏంటి అధ్యక్షా ఫ్యూ మినిట్స్ అని అంటారు.

MR. SPEAKER: Few minutes. Because, your members told me.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః 344 మీద ఇక మాట్లాడటం ఎందుకు అధ్యక్షా? మానేయండి.

మిస్టర్ స్పీకర్ః దయచేసి వినండి. జగన్మోహన్‌రెడ్డిగారూ దయచేసి వినండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః ఇక చర్చ ఎందకు? ఇక చర్చ జరపడం ఎందుకు? ఇక వదిలేయండి. మీ ఇష్టమొచ్చినట్టు మీరు చెప్పుకుంటున్నారు. ఇక మానేయండి. టెండర్లు ఇచ్చేయండి, కాంట్రాక్టులు ఇచ్చేయండి. 22 శాతం ఎక్సెస్ ఇచ్చినా ఫర్వాలేదు, కానిచ్చేయండి. ఈ చర్చ ఎందుకు, ఈ సమయమంతా ఎందుకు వృథా? కానిచ్చేయండి. ఎందుకు అధ్యక్షా, మేం ఇక్కడ ఇలానే కూర్చొంటాం. మీరు కానిచ్చేయండి.

మిస్టర్ స్పీకర్ః దయచేసి వినండి. జగన్మోహన్ రెడ్డిగారూ మీరు మాట్లాడతారా అని మీ సభ్యులను అడిగాను, మిమ్మల్నీ అడిగాను. మీరు మాట్లాడరు అని చెప్పిన తర్వాతనే..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, very clear గా మాట్లాడతాను అని చెప్పాను. నేను ఇంటర్‌ఫియర్ అవుతాను అని చెప్పాను. Please see the records. మైకులో ఇదే విధంగా చెప్పాను. మళ్లీ ఈరోజు కూడా చెబుతున్నాను. Please do not twist the words.

మిస్టర్ స్పీకర్ః మీ సభ్యుల్ని నేను అడిగాను.. Okay. You react for few minutes.

(గొల్లపల్లి సూర్యారావుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః సూర్యారావుగారూ దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, అధికారంలో ఉన్నవాళ్లు హేళన చేయడం, మాట్లాడటం కాస్త పక్కన పెట్టి, ప్రజలందరూ చూస్తున్నారన్న విషయాన్ని జ్ఞాపకం పెట్టుకుని, ముందు సబ్జెక్టు మీద అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పేదానిమీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలని దయచేసి కోరుతున్నాను.

అధ్యక్షా, చర్చ సందర్భంగా అందరు సభ్యులూ మాట్లాడేది విన్నాం. ఈ రకంగా గోదావరి నుంచి నీళ్లు తీసుకొచ్చి రాయలసీమకు నీళ్లు ఇవ్వడం అనేది నిజంగా కొత్తగా ఈరోజు ఇప్పుడేదో చంద్రబాబునాయుడుగారు చేస్తున్నారనడం కాదు. ఇదే కార్యక్రమం దశాబ్దాలుగా నాయకులూ, లీడర్లూ అందరూ చేశారు. పోలవరం ప్రాజెక్టు అనేది ఎప్పుడో ఆవిర్భవించింది. పోలవరం కుడి కాలువ నుంచి నీళ్లు తీసుకొచ్చి గోదావరి నీళ్లు కృష్ణాకు కలిపితే, కృష్ణాకు ఆమేరకు సప్లిమెంటేషన్ జరుగుతుంది. కాబట్టి రాయలసీమకు నీళ్లొస్తాయని 1970వ సంవత్సరంలోనే మేధావులందరూ ఆలోచించి నిర్ణయాలు తీసుకొన్నారు. కానీ దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టులో పురోగతి లేదు. దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు గురించి అందరూ మాట్లాడారే తప్ప ఇంక్లూడింగ్ చంద్రబాబునాయుడుగారు 9 సంవత్సరాల పరిపాలనలో పోలవరం గురించి మాట్లాడారే తప్ప, పోలవరంలో ఎటువంటి పనులూ జరగలేదు. పోలవరం ప్రాజెక్టు పనులు ఎప్పుడు జరిగాయంటే ఆ దివంగతనేత ప్రియతమ నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే పోలవరానికి సంబంధించిన పనులు జరిగాయి. (ప్రతిపక్ష సభ్యులు చప్పట్లు) ఇవాళ పోలవరం కుడి కాలువ పనులు 70 శాతం పూర్తయ్యాయి అని చెప్పుకుంటున్నారంటే ఆ దివంగతనేత ప్రియతమ నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి కాలంలోనే అన్న విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి.

అధ్యక్షా, నేను ఇంతకుముందు చెప్పినట్టుగా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలి. ఎందుకు అంటున్నానంటే పోలవరం ప్రాజెక్టు వల్ల ఒక్క డెల్టా ప్రాంతమే కాదు, కృష్ణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతం, రాష్ట్రమంతా కూడా బాగుపడుతుంది. అటువంటి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలనే అందరం కోరుకుంటున్నాం. పోలవరం ప్రాజెక్టుకు ఏదైనా విఘాతం కలుగుతుందేమో, అటువంటి పోలవరం ప్రాజెక్టు ఆగిపోతుందోమోనని ఎక్కువగా భయపడుతున్నాం.

దయచేసి అందరూ జ్ఞాపకం పెట్టుకోవలసిన విషయం ఏమంటే, ఇవాళ 80 టి.ఎం.సి. ల నీళ్లు పట్టిసీమ నుంచి డైవర్షన్ చేస్తూ జీ.ఓ.ను జారీ చేశారు. ఆ జీ.ఓ.ను కూడా చదివాను. రూ.1300 కోట్లతో టెంపరరీగా ఈ పథకాన్ని చేపట్టి 80 టి.ఎం.సి.ల నీళ్ల కోసం ఈ జీ.ఒ.ను

జారీ చేశారు. 8,500 క్యూసెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో కెనాల్స్ ద్వారా పంపింగ్ మెకానిజంతో నీటిని తీసుకువెళ్లే కార్యక్రమం ఇది. ఇక్కడ సప్లిమెంటేషన్ చేసి రాయలసీమకు నీళ్లు ఇస్తామని ఈ జీ.ఓ.లో ఎక్కడైనా కనీసం ఒక్క లైను మీరు రాశారా అని అడుగుతున్నాను. (ప్రతిపక్ష సభ్యుల చప్పట్లు)

అధ్యక్షా రెండవదేమంటే, పంపింగ్ స్కీమ్‌కు మీరు పెట్టే డిశ్చార్జ్ కెపాసిటి 8,500 క్యూసెక్కులు నీళ్లు మాత్రమే. ఇక్కడ అందరం కూడా గుర్తు పెట్టుకోవల్సిందేమంటే గౌరవ సభ్యులు కొంతమంది మాట్లాడుతూ గోదావరినది 130 రోజులు పొంగుతుందని అంటున్నారు. ఆశ్చర్యమనిపించింది. నాలుగున్నర నెలలు గోదావరి పొంగుతుందని చెబుతున్నారు. రికార్డ్‌లను సైతం మార్పు చేసే కార్యక్రమాలు, తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు జరుగుతున్నాయి.

MR. SPEAKER: Please conclude.

…

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, సి.డబ్ల్యూ.సి.కి సంబంధించిన డేటా నా దగ్గర ఉంది. (నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు మాట్లాడేందుకు మైకు కావాలని గౌరవ సభాపతిని కోరుతూ, తమ స్థానంలో లేచి నిలబడ్డారు) కాస్త కూర్చోండి మంత్రిగారూ, మీరు తరువాత కూడా మాట్లాడవచ్చు. అధ్యక్షా, గోదావరి నది కాస్త అటూ ఇటుగా 60 రోజుల వరకు పొంగుతుంది. 130 రోజులు అని చెబుతూ ఉన్నారు. డెల్టా ప్రాంతంలోకి పోయి, ఇవే మాటలు మాట్లాడమనండి, అక్కడి రైతులు కొడతారు.

(అధికార పక్ష సభ్యులచే సభకు ఒక్కసారిగా తీవ్ర అంతరాయం కలుగసాగింది)

గోదావరి నది కాస్త అటూ ఇటుగా 60 రోజులు పొంగుతుంది.

(అధికార పక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారి స్థానంలో నిలబడి 'రా.., డెల్టాకు వెళ్దాం.. రా… చూద్దాం' అంటూ సవాలు విసురుతూ కనబడ్డారు)

వినండి.. వినండి.. గోదావరి పొంగేది…

(మైకు కట్ చేయబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: (మైకు లేకుండా) అధ్యక్షా, మైకులు కూడా కట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ…. ప్లీజ్… Leader of the House.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, గవర్నమెంట్ ఇష్యూ చేసిన జీ.ఓ. గురించి మెన్షన్ చేశారు. ఒక్కొక్కసారి సబ్జెక్ట్ తెలియకపోతే, నేర్చుకుంటే చాలా మంచిది. నేను Straight question అడుగుతున్నాను (ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం) నేర్చుకుంటే చాలా బాగుంటుందని నా అభిప్రాయం. కొత్తగా వచ్చారు. ఏదో ఆవేశమే పని చేస్తుందనుకుంటు న్నారు, ఆలోచన లేకుండా. అందుకే, deep trouble లో ఉన్నారు. ఆ విషయం మీరు గుర్తుపెట్టు కోవాలి. అధ్యక్షా, ఎన్టీరామారావు గారు తెలుగు గంగ పథకం ప్రారంభించారు. అదేమాదిరిగా హంద్రీనీవా ప్రాజెక్టు ప్రారంభించారు. గాలేరు-నగరి ప్రాజెక్టు ప్రారంభించారు. అదేమాదిరిగా మేము వచ్చిన తరువాత వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించాము. అదే కాంగ్రెస్ పార్టీని ఆరోజూ, ఈరోజూ కూడా వారిని అడిగింది Assured water. ఎన్ని పోరాటాలు చేయాలో అన్ని పోరాటాలు చేశాము. నేను ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని నేను అడుగుతున్నాను 'మీ తండ్రి ముఖ్యమంత్రిగా వుంటూ కూడా Assured water ఇవ్వలేక పోయాడు. ఆ విషయం నువ్వు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది' (అధికార పక్ష సభ్యులు షేమ్ అంటూ బల్లలు చరి చారు. నీళ్ళు కావాలని అడగడం ఒక విషయం. దీన్ని litigationకు తీసుకుపోయి, వేరే రాష్ట్రాల్లో పెట్టి, రెచ్చగొట్టి మన ప్రయోజనాలకు నష్టం వచ్చేవిధంగా మాట్లాడడం మరొక విషయం. నిన్న నీళ్ళు ఇవన్నీ మాట్లాడుతున్నారు. సముద్రంలోకి పోయే నీళ్ళు తెచ్చుకుంటామంటే, అక్కడ, తెలంగాణ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. దానికి అపోజ్ చేస్తారు, ఆయన పర్మిషన్ కావాలని అంటు న్నారు.

అధ్యక్షా, ఈరోజు గోదావరి పైన నీళ్ళు ఉన్నాయి. గోదావరి పైన చూస్తే ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు, మరోప్రక్కన దేవాదుల ప్రాజెక్టు ఉంది. మరో ప్రక్కన నీళ్ళు తీసుకోవలసిన ప్రాజెక్టులన్నీ కూడా conceive చేశారు. మనం దానిని object చేయడం లేదు. పోలవరం కింద సము ద్రంలోకి పోయే గోదావరి నీళ్ళు పట్టిసీమ ద్వారా మనం తెచ్చుకుంటామంటే, దీనికి నా అను మతి లేకుండా జరగడానికి లేదని ఆయన (తెలంగాణా ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశే ఖర రావు) మాట్లాడతాడు, ఆయన్ను సపోర్టు చేస్తూ ఈయన(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి) మాట్లాడతాడు.

(ప్రతిపక్ష సభ్యులచే ఒక్కసారిగా సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది.)

నేను ఇంకొక విషయం కూడా అడుగుతున్నాను. దానికి మీరు సమాధానం చెప్పాల్సిన అవసర ముంది. (ఈరోజు 'సాక్షి' దినపత్రికలో పోలవరానికి చంద్రగ్రహణం అని రాసియున్న న్యూస్ క్లిప్పింగ్‌ను గౌరవ సభాపతికీ, సభకూ చూపిస్తూ) ఇది మీ పేపరే కదా! సాక్షి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మీది కాదా? సాక్షి పేపరు మీ పేపరే. 'పోలవరానికి చంద్రగ్రహణం' (వార్తా క్లిప్పింగులోని వార్తను చదివారు)... ఇదీ మీరు వ్రాసేది. మా విష్ణుకుమార్ రాజు గారు చెప్పారు..'తప్పకుండా కేంద్రప్రభుత్వం, ఎన్డీయే ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేస్తుందని చాలా స్పష్టంగా చెప్పారు. అధ్యక్షా, వీళ్ళకి ఎంత దురాలోచనంటే, పట్టిసీమ ఆగిపోవాలి, పోలవరం ఆగిపోవాలి, వీళ్ళు ఆనంద పడాలి, రాయలసీమలో నీళ్ళు రాకూడదు, కరువు ఉండాలి, వాళ్ళని పాలేగాళ్ళ మాదిరిగా వీళ్ళు ఉపయోగించుకోవాలి, బాంబులు ఇవ్వాలి, ఫ్యాక్షన్ పెంచాలి... అధ్యక్షా, ఇదీ వీళ్ళ ఆలోచన. మీరు (ప్రతిపక్షాన్ని ఉద్దేశిస్తూ) ఈ ఆర్టికల్ రాశారు. మళ్ళీ మిమ్మల్ని నేనడుగుతు న్నాను. మీకు ఎంత దురుద్దేశం ఉందో, ఎంత దుర్బుద్ధి ఉందో దీనిని బట్టి మీరు అర్థం చేసుకోవాలి. దీనికి మీరు సమాధానం చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్ళనందరినీ అడుగు తున్నాను.

నిన్ననే, దిల్లీలో పోలవరం అథారిటీ మీటింగ్ జరిగింది. అది ఎప్పుడో కాదు. Authority Meeting held on 16.03.2015. Record of the discussions held during the first meeting of PPA. చాలా స్పష్టంగా ఆ మీటింగ్‌లో వాళ్ళు రికార్డ్ చేసింది "While discussing on the modalities of the implementation of the project by the authority, it was suggested by CEO that all existing contracts should be continued to be operated by the State Government as taking them over by PPA may create contractual hurdles and as regards to new contracts, the authority will take an appropriate view at the time of awards of such works. And has finally resolved to recommend the reimbursement of the expenditure incurred towards the constitution of the Polavaram Project by the government of Andhra Pradesh during the year subsequent to constitutional authority. It was also agreed upon that pending convening of the meeting of the Government body, the matter may be placed before the Secretary for his concern in the capacity as the Chairman of the Governing Body. The same can be subsequently ratified by the Government body."

అధ్యక్షా, చాలా స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం మరియు పోలవరం అథారిటీ ఈవిధంగా చెప్పాయి, 'ఈ ప్రాజెక్టును మీరే పూర్తి చేయండి, లీగల్ హర్డిల్స్ లేకుండా ఉండాలి. మేము రీఎంబర్స్‌మెంట్ చేస్తాం. అడిషనల్‌గా ఏవైనా వర్క్‌లు వస్తే, మేము టేక్‌అప్ చేస్తాం' అని అంటే, మీరు మీ ఆర్టికల్‌లో ఏమి రాశారండీ? చదివారా? మీ ఇష్ట ప్రకారం.. ఒక పేపరుందని... ఒక అవినీతి పేపరుందని, ఇష్టానుసారంగా *** కూడా లేకుండా రాస్తూ మళ్ళీ మీరు మాట్లాడతారా? అంటే ఈ ప్రాజెక్టు రావాల్సిన అవసరం మీకు లేదు. మీరు పట్టిసీమ గురించి

*** Expunged as ordered by the Chair

మాట్లాడాలన్నా, పోలవరం గురించి మాట్లాడాలన్నా, మీ పేపర్‌లో రాసిన దానికి ఈ రాష్ట్ర ప్రజానీకానికి అపాలజీ చెప్పాలి. చెప్పిన తరువాత మీరు మాట్లాడండి, మేము యాక్సెప్ట్ చేస్తాం.

మీకు చిత్తశుద్ధి లేదు, ఏదో ఒక రకంగా అడ్డుపెట్టాలి. ఈ ప్రాజెక్టును జరగనీయకుండా చేయాలని అన్నివిధాలా ప్రయత్నం చేస్తున్నారు. ఇది మీకు మంచిది కాదు. మీ లీడర్‌కు తెలియకపోతే, వెనకాల మెంబర్లు ఉన్నారు. కనీసం మీరైనా సరే మీ లీడర్‌కు చెప్పుకోండి. ఇది మంచి పద్ధతి కాదని Condemn చేయండి. లేకపోతే మీరు కూడా చరిత్రహీనులుగా మిగిలిపోతారు. జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నాను. first of all దీనికి సమాధానం చెప్పి, ప్రతిపక్షనాయకుడిని మాట్లాడమనండి. నిన్ననే కేంద్రంలో లేనిపోని అభాండాలు వేసి, దీనికి మనం సమాధానం చెప్పాలనే విధంగా రాసుకుంటూ, ప్రజల్లో ఏదో ఒకవిధంగా వ్యతిరేకభావం సృష్టించాలని చూస్తున్నారు. నిన్న ఒకసారి, ఒక ఆర్టికల్ రాసే మునుపు డిపార్టుమెంట్ వారిని అడగవచ్చు. అది ఎక్కడ చూసినా, ఒక ఎథిక్స్... (ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం) ఎవరైనా ఒక మేనేజ్‌మెంట్ ఒక ఆర్టికల్ రాయాలంటే, మినిమమ్ ఎథిక్స్ పెట్టుకొని రాయాలి. రాయలేదు. ఏ ప్రాజెక్టు ఇది? అతి సున్నితమైన ప్రాజెక్టు.. పోలవరం ప్రాజెక్టు. పోలవరం ప్రాజెక్టు గురించి మొసలికన్నీరు కారుస్తున్నారు. మాకేం objection లేదు. మేము ఎన్నోసార్లు చెప్పాం. నిన్ననే ఒకపక్క పోలవరం అథారిటీ కూర్చుని, ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం చేయాలని వాళ్ళు చెప్తారు. వీళ్ళ పేపర్‌లో మాత్రం ఈ ప్రాజెక్టుకు విఘాతం వస్తుంది, ప్రాజెక్టుకు నష్టమొస్తుంది, ప్రాజెక్టు రాకుండా పోతుందని వీళ్ళు మాట్లాడతారు. ఏది కావాలో ముందు తేల్చుకుని, దీనికి ముందు మీరు ఒకవేళ మీ నాయకుడికి చేతగాకపోతే, అక్కడ మేధావులు చాలా మంది ఉన్నారు. వాళ్ళను కనుక్కొని మీరు సమాధానం చెప్పండి. (ఒక లెటర్ కాపీని చూపిస్తూ) ఈ లెటర్ కావాలంటే మీకు పంపిస్తాను. ఈ లెటర్ చదువుకొని, రాష్ట్రం మొత్తం డిమాండ్ చేద్దాం, డిస్కషన్ చేద్దాం, చర్చ చేద్దాం. మీకు ఏమాత్రం మాట్లాడడానికి కూడా నైతిక అర్హత లేదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. తప్పుదోవ పట్టించకూడదు. ఇలాంటి వాళ్ళు ఈ సభలో ఉండడం, రాష్ట్రానికి చాలా అరిష్టం. ఇదొక దుర్దినం. (సాక్షి పేపర్ క్లిప్పింగ్ చూపిస్తూ) ముందు దీనికి సమాధానం చెప్పండి. తరువాత మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, క్లారిఫికేషన్ ఇస్తున్నాడా, స్పీచ్‌లు కొడుతున్నాడా అర్థం కాలేదు. పేపర్‌లో వచ్చిన ఒక కథనం గురించి బాబుగారు మాట్లాడారు. ఇటువంటి కథనాలు ఈనాడు, ఆంధ్రజ్యోతి పేపర్‌లలో శతకోటి వచ్చాయన్నది గుర్తుపెట్టుకోవాలి. పేపర్‌లు చేసే పని పేపర్లు చేస్తుంటాయి, మనం చేసే పని మనం చేస్తాం.

(కార్మిక, ఉపాధి శాఖామాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు తమ స్థానంలో నిలబడి మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఈనాడు ఏం చేసింది? ఆంధ్రజ్యోతి ఏం చేసింది? సాక్షి... (మైకు కట్ చేయబడింది)

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, ఈరోజు సాక్షి దినపత్రికలో ఒక అంశాన్ని ప్రచురణ చేశారు. దానికి సమాధానం చెప్పిన తరువాతే ప్రతిపక్ష నాయకుడు సభలో మాట్లాడాలి. భారతదేశ ప్రజాస్వామ్యం చాలా విశాలమైంది. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజాప్రతినిధులుగా గెలిచి శాసనసభకు రావచ్చు. ప్రతిపక్ష నాయకుడు 12, 13 కేసులలో ముద్దాయిగా ఉండి, లక్ష కోట్లు అవినీతి చేసిన వ్యక్తికి 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి మచ్చలేని నాయకుడు ఈరోజు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సమాధానం చెప్పాల్సి వస్తుందంటే భారతదేశ ప్రజాస్వామ్యం ఎంత విలువైనదో మనం అర్థం చేసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనాయకుడుగా గెలిచి ఈ సభకి వచ్చారు. అయితే వారి (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) తండ్రి గారి పదవిని అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు దోపిడీ చేసిన వ్యక్తి సభలో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుంచి సభకు అంతరాయం)

తన పత్రిక అయిన 'సాక్షి' దినపత్రికలో ***పట్టిసీమ గురించి రాసి, చమత్కారంగా 'పత్రికల పని పత్రికలు చేస్తాయి, మన పని మనం చేయాలి' అని మాట్లాడుతారు. మీ (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) పత్రికపై నీకు విశ్వాసం ఉంటే, 'సాక్షి' దినపత్రికలో రాసిన విషయాలు అబద్ధమని ప్రకటించాలి. దినపత్రికలో వచ్చిన వార్తలను శాసనసభలో తీసుకొని వచ్చి సభా సమయాన్ని వృధా చేయడం భావ్యం కాదు. మా ప్రభుత్వం, సభా నాయకుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పిన తరువాతే ప్రతిపక్ష నాయకుడు సభలో మాట్లాడాలి.

(వైఎస్సార్సీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి తమ నాయకునికి మాట్లాడడానికి మైకు యివ్వాలని సభకు అంతరాయం కలిగించసాగారు.)

*** Expunged as ordered by the Chair

MR.SPEAKER: Please go back to your seats. Yes, Jaganmohan Reddy Garu. మాట్లాడండి.

(ఈ సందర్భంలో పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు తిరిగి వారి వారి స్థానాలకు వెళ్ళి కూర్చున్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, గోదావరి నది పొంగేది 60 రోజులైతే, కృష్ణా నది పొంగేది 40 రోజులు.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

గోదావరి, కృష్ణా నదులు జులై 15వ తేదీ నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు, ఆగస్టు 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొంగుతాయి.

(ఈ సందర్భంగా సభలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

మీరు (అధికారపక్షంను ఉద్దేశించి) ప్రత్యేకంగా నీరు తీసుకొచ్చికుడి కాలువలో వేసి మళ్లీ అక్కడి నుంచి నీరు తీసుకొని వచ్చే కార్యక్రమం చేస్తున్నారు. మధ్యలో స్టోరేజ్ కెపాసిటి ఎక్కడా లేదు. ఎక్కడా కూడా నీటిని స్టోర్ చేసేది లేదు. ప్రకాశం బ్యారేజీలో నీటి కెపాసిటి మూడు టీఎంసీల కన్నా తక్కువని చెబుతున్నారు. స్టోరేజ్ కెపాసిటి లేదు కనుకే పోలవరం ప్రాజెక్ట్ డిజైన్ చేశారు. కారణమేమంటే ఆ స్టోరేజ్ కెపాసిటియే పోలవరం.

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంగా సభా నాయకుడు తను మాట్లాడానికి అవకాశమివ్వాల్సిందిగా సభాపతిని కోరసాగారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఈ సభకు, ప్రభుత్వానికి ఒక బాధ్యత ఉంది. రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా, రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే విధంగా ఏ వ్యక్తి కూడా అవాస్తవాలు ప్రచారం చేసినపుడు, దురుద్దేశంతో పనులు చేసినపుడు, వాటి తాలూకు సమాధానం రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సి ఉంటుంది. ఈరోజు నేను చెప్పబోయే విషయాలు విన్న తరువాత, నేను చెప్పిన విషయాలు సరైనవి కాదనుకుంటే వాటిపై సభ్యులు ఏ నిర్ణయం తీసుకున్నా నాకు అభ్యంతరం లేదు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎన్నో దశాబ్దాల కల. వృథాగా కడలిలో కలిసిపోతున్న నీటిని ఒడిసిపట్టి, బీడు భూముల్లో సిరులు కురిపించడానికి తలపెట్టిన మహా యజ్ఞం.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలిపారు)

ప్రతిపక్ష సభ్యులు ఎందుకు భయపడుతున్నారు?

(ఈ సందర్భంగా సభలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ సీట్ల నుంచి లేచి పోడియం వద్దకు రాసాగారు)

ఎక్కడికి వస్తున్నారు, ఏం చేస్తారు. ఎగిరెగిరిపడతారెంటి?

సభలో ***ఎవరూ చేయలేరు. మీ (ప్రతిపక్ష నాయకుడినుద్దేశించి) తండ్రి గారి వల్ల కూడా *** చేయడం కుదరలేదు. నీవ్వెంత. *** చేయడానికి ఈ సభ వేదిక కాదని ప్రతిపక్ష నాయకుడు, ప్రతిపక్ష సభ్యులు గుర్తుపెట్టుకోవాలి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మీరు ugly scenes create చేస్తున్నారు. సభను సజావుగా ఎలా నడిపించాలో మాకు తెలుసు, ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి.

('స్పీకర్ పక్షపాత వైఖరి నశించాలి' అని పోడియం వద్దకు చేరుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

ఎన్నో ప్రయత్నాలు చేసి, ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనుకుంటున్నాం.

(అంతరాయం కొనసాగింపు)

ఆనాడు ప్రధానమంత్రి గారు ప్రమాణస్వీకారం చేసినపుడు, పార్లమెంట్‌ను సమావేశపరిచారు.

(ఈ సందర్భంగా పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'చంద్రబాబు నాయుడు డౌన్, డౌన్' 'పట్టిసీమ ***చంద్రబాబు డౌన్ డౌన్' అని పదే పదే నినాదాలు చేయసాగారు)

*** Expunged as ordered by the Chair

ప్రతిపక్షం వారికి సభ్యత లేదు. సభ్యత ఉంటే వారి వారి సీట్లలో కూర్చోవాలి.

('రాష్ట్రాన్ని మోసం చేసిన చంద్రబాబు నాయుడు డౌన్, డౌన్' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

ఇది మంచి పద్ధతి కాదు. నేను అప్పీల్ చేస్తున్నాను.

('ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతున్న సీఎం డౌన్, డౌన్' అని పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

వీరి (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఇష్ట ప్రకారం సభలో మాట్లాడలేరు. శక్తిలేనపుడు ఈ విధంగా నినాదాలు చేస్తారు.

('సీఎం డౌన్, డౌన్' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

సభలో మీ ఇష్ట ప్రకారం జరుగుతుందని అనుకుంటున్నారు. అది జరగదు. కనీసం ప్రజలలో కూడా మీరు వెళ్ళలేరు.

( '22 శాతం ఎక్కువగా కోట్ చేసిన దానిపై చర్చ జరగాలి' 'చర్చకు భయపడుతున్న బాబు డౌన్, డౌన్' 'కొట్టు కొట్టు డప్పు కొట్టు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు పోడియంలోకి రావడానికి ప్రయత్నిస్తే వెళ్లొద్దని సభా నాయకుడు వారించాడు)

ప్రతిపక్షం వారు సభ్యత లేని మనుషులు. మీ (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) కథ ఏమో నేను తేలుస్తా. మిమ్ములను వదలిపెట్టను. పిచ్చి ఆటలు ఆడొద్దడి. దయచేసి మీమీ స్థానాలలో కూర్చోండి.

(ఈ సందర్భంగా సభలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

తమాషా చేస్తున్నారు. ఇది శాసనసభ అనుకున్నారా లేక ఇల్లు అనుకున్నారా!

...

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్: జగన్‌మోహన్ రెడ్డిగారూ, మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): ఎంతసేపు చేస్తున్నారో చూడండి. తమాషాలు ఆడుతున్నారు.

మిస్టర్ స్పీకర్: జగన్‌మోహన్ రెడ్డిగారూ, ఇది సభ్యతకాదు. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): ఇడుపులపాయ కాదు, లోటస్ పాండ్ కాదు, పిచ్చిపట్టింది మీకు.

మిస్టర్ స్పీకర్: జగన్‌మోహన్ రెడ్డిగారూ, ఇది సభ్యతకాదు, దయచేసి కూర్చోండి. ముఖ్యమంత్రిగారు చెప్పేది వినండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పట్టిసీమ దొంగ చంద్రబాబు, రైతు ద్రోహి చంద్రబాబు అంటూ నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Please. You are responsible. No.You cannot dictate the house. Please.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సీ.ఎం. డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): డౌన్ డౌన్ అంటున్నారు. నన్ను డౌన్ డౌన్ అనే అర్హత మీకు లేదు. *** లేకుండా మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్యానికి అపహాస్యం ఇది. As a Leader of the House, I am having every right. ఆ మాత్రం కూడా అర్థంకాని మనుషులైతే ఏమి చేద్దాం?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రజా వ్యతిరేక విధానాల నాయకుడు చంద్రబాబు అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): ప్రజా వ్యతిరేక విధానాలు కాదు. ***మీరు మనుషులు కాదు.

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, వీళ్ల కల్చర్ ఏమిటి? ఇది *** చేయడమా? అయితే *** భయపడే ప్రసక్తే లేదు. జగన్‌మోహన్‌రెడ్డిగారికి సభ మీద విశ్వాసం ఏమైనా ఉంటే వాళ్ల పత్రిక అయిన సాక్షిలో ప్రతిరోజూ అవాస్తవాలు రాస్తున్నావు. ఈ రోజు నువ్వు చెప్పిన అవాస్తవం బయటికి చెప్పాలి. ఈ రోజు సాక్షి పత్రిక ఒక చిత్తు పత్రిక. ఆ పత్రికలో ఏది రాసినా అవాస్తవం. దానిని మీరు పట్టించుకోవలసిన అవసరం లేదని నువ్వు చెప్పితే నువ్వు మాట్లాడేదానికి మేము అంగీకరిస్తాం. కానీ ఇష్టానుసారం రోజూ కూడా పనికిమాలిన మాటలన్నీ రాస్తున్నావు. కానీ మేం వాస్తవాలను ఈ సభలో బయటపెడితే వినడానికి మీకు ఏమైంది? మేము ఏమైనా తప్పు మాట్లాడామా? మీ పత్రికలో రాసిందే ముఖ్యమంత్రిగారు చదువుతున్నారు వినండి. అది మా పత్రిక కాదు, మీ పత్రికలో మీరు దగ్గరుండి రాయించినటువంటి ఐటెమ్‌ని ముఖ్యమంత్రిగారు చెబుతుంటే దానికి భయపడిపోతున్నారు. ఇది మంచి సాంప్రదాయం కాదు. మేము చెప్పిన విషయాలన్నీ వినండి. ఏదైనా దీని మీద మీకు ఇబ్బంది ఉన్నా, ఏదైనా అనుమానం ఉన్నా సరే మాట్లాడాలి. ప్రతిరోజు ఏదైనా ఇష్యూ శాసనసభలోకి తేవాలంటే మొదటిపేజీలో సాక్షి పత్రికలో వస్తుంది. దానిని అసెంబ్లీకి తెస్తున్నారు. అదే విషయాన్ని మా ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఈ రోజు సాక్షి పత్రిక ఒక చిత్తు పత్రిక. గతంలో రాసిన ఐటెమ్‌లు అన్నీ కూడా తప్పుడు ఐటెమ్స్ అని జగన్ మోహన్‌రెడ్డి సారీ చెప్పమనండి. అప్పుడు ప్రసంగించడానికి మేము అంగీకరిస్తాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం)ః అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా, పక్క రాష్ట్రాలని రెచ్చగొట్టే విధంగా, జరగని విషయాలు, లేని విషయాలను సాక్షి దినపత్రికలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు రాసి ఈరోజు రాష్ట్ర ప్రజలకు సూటిగా సమాధానం చెప్పమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా పారిపోయిన ఉత్తరకుమారుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి.

(అధికారపక్షసభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

పక్కన కే.సి.ఆర్‌గారు ఏం మాట్లాడుతున్నారో జగన్‌మోహన్ రెడ్డి అదే పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల్ని దెబ్బతీస్తున్నాడు. దాని మీద సమాధానం చెప్పిన తరువాతే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడాలి.

(వైఎస్సార్ పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ జి. సూర్యారావు(రాజోలు)ః స్పీకర్‌గారూ, మొట్టమొదటే మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు, సభకు కూడా ఒక అంశాన్ని తీసుకువచ్చాను. ఆంధ్రప్రదేశ్‌కి జగన్‌మోహన్‌రెడ్డి అనే వ్యక్తి ప్రతిపక్షనాయకుడు అవ్వడమే ఈ రాష్ట్రం వేస్తున్న ప్రతి అభివృద్ధి అడుగుకి ఒక అడ్డంకి. ఈరోజు సాక్షి పత్రికను ఉపయోగించుకోవడమే కాకుండా సాక్షి పత్రికను ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ రాష్ట్ర ప్రజలలో ఒక ఆందోళన కలిగించేలా రాష్ట్ర ప్రజలలో ప్రభుత్వానికి ఉన్న విశ్వాసానికి భిన్నంగా తను వ్యవహరించాలని, అవకాశం తీసుకోవాలనే ఒకే ఒక ఆలోచనతో ఉన్నాడు. ఈరోజు ముఖ్యమంత్రిగారు సాక్షి పత్రికలో వచ్చిన ఒక అంశాన్ని ఉటంకిస్తూ దాంట్లో ఉన్నటువంటి విషయాలను మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తే, నిజంగా మేము సాక్షి పత్రికను చదవలేదు.ఆ సాక్షి పత్రికను మేము ఎప్పుడూ చదవం. అలాంటి మాకు తెలియనటువంటి విషయాన్ని ముఖ్యమంత్రిగారు సభ దృష్టికి తీసుకువస్తే దానికి జవాబు చెప్పడానికి ఆయన భయపడి ఈ విధమైనపద్ధతిలో అప్రజాస్వామికంగా మీ మీద దాడిజేయడానికి లేదా ఈ సభ సజావుగా నడవడానికి వీలు లేనటువంటి రీతిలో ఆయన వ్యవహరించడం అనేది ఈ సభా సాంప్రదాయాలకు కానీ, ప్రజాస్వామ్యానికి కానీ ఏమాత్రం కూడా మంచిది కాదు. ఏదైతే పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఉందో ఈ పథకం వారు రచించినటువంటి మొట్టమొదటి ఆంధ్రప్రదేశ్‌లో ఒక బహుళార్థ ప్రయోజనాలతో కూడుకున్నటువంటి పథకం. ఈ సభ 1983వ సంవత్సరంలోనే రాయలసీమ ప్రాంతం ఏదైతే ఉందో ఆ ప్రాంతానికి తాగే నీరు ఇవ్వాలి అనేటటువంటి ఏకైక లక్ష్యంతో ఆనాడు తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా అంకురార్పణ చేసిన విషయం మనందరికీ తెలిసిందే. మరలా ఈ రోజు అదే రాయలసీమ ప్రజానీకానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు మొట్టమొదట వృధాగా సముద్రగర్భంలో కలిసిపోయే నీటిని ప్రజల దాహార్తి తీర్చడానికి, వ్యవసాయ అవసరాలకోసం ఆ నీటిని రాయలసీమ ప్రాంతానికి తీసుకువెళ్లే ఈ సందర్భంలో తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాలో, డెల్టా ప్రాంతంలోని రైతులకు ఒక ఆందోళన, భయాన్ని, అభద్రతనూ సృష్టించడం కోసం రాయలసీమప్రాంతానికి చెందిన జగన్‌మోహన్‌రెడ్డి మా తూర్పుగోదావరిజిల్లా, పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్నటువంటి రైతాంగంలో ఒక అనాలోచితమైన పరిస్థితికి తీసుకువెళ్లేటటువంటి ప్రయత్నం విషయంగా నేను మీకు మనవి చేస్తున్నాను. ఇది చంద్రబాబునాయుడుగారు బహిరంగంగా, పత్రికాముఖంగా అన్ని సందర్భాలలో కూడా ఆయన వ్యక్తం చేసినటువంటి విషయాలు మీకు జ్ఞాపకం చేస్తున్నాను. నాకు తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లా నా రాజకీయ జీవితంలో నాయొక్క శరీరంలోని అవయవాలలో ఆ రెండు జిల్లాలను ఒక అవయవంగా చూసుకునే మనిషిని నేనని చంద్రబాబునాయుడుగారు అనేకసార్లు చెప్పారు. ఆ జిల్లాలకు ఏమాత్రం అన్యాయం చెయ్యను ఆ జిల్లాలకు వచ్చిన ఏ అవసరాలకైనా.................... (మైక్ కట్‌చేయబడింది)

(అంతరాయం)

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ(పిఠాపురం)ః అధ్యక్షా, వీళ్లకి దమ్ము, ధైర్యం ఉంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు రాయలసీమలో మీటింగ్ పెట్టుకుని మాకు నీరు వద్దని చెప్పాలి. అదేవిధంగా సాక్షి పత్రికలో విషపూరిత రాతలు రాస్తున్నారో వాటికి సహకరించకుండా సభలో కూడా పత్రికలు ఏదైతే ప్రజల మంచి గురించి మాట్లాడతాయో అటువంటి పత్రికలకు మనం సహకరించాలి. ఇటువంటి విషపూరిత రాతలు రాస్తున్న సాక్షి పత్రికని సభలో ఓటింగ్ పెట్టి ఆ పత్రిక మీద చర్యలు తీసుకునే విధంగా అధ్యక్షులుగా మీరు ఆదేశాలు తీసుకోవాలని కోరుకుంటున్నాం. ఈ రోజు రాష్ట్రంలో గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్లే నీటిని రైతాంగానికి యివ్వవద్దని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గొడవ చేయడం జరుగుతున్నది. చంద్రబాబునాయుడుగారు రాష్ట్ర రైతాంగం అంతా కూడా మెట్ట ప్రాంతంలో ఉందని, వెనుకబడిన రైతులను ఈ వృధా నీటితో మెట్ట ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని సముద్రంలోకి పోయే నీటిని వాడుతున్నారు తప్పితే ప్రాజెక్టులకుగాని, గోదావరి జిల్లాలో రైతాంగానికి గాని, ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్......

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ(పిఠాపురం)ః అధ్యక్షా, ఒక్కనిమిషం ఇవ్వండి. నాకు ఎప్పుడూ మైక్ ఇవ్వడం లేదు. ఎక్కువ టెండర్ వేసారని చెబుతున్నాను. వీళ్లు మొబిలైజ్ అడ్వాన్స్ ఇచ్చి ఆ ప్రాజెక్టులో ఇంటిపనులు చేసుకుని ఈ రోజు వరకు ఆ ప్రాజెక్టులలో పనిచేయనందువల్ల ఎక్కువ ధరలు పెరిగిపోయాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని చూసుకుంటే వేలాది కోట్లను నష్టపోయాం. టైమ్‌లోపల ప్రాజెక్టును కంప్లీట్ చేసి రైతాంగానికి ఇవ్వాలన్న ముఖ్యమంత్రిగారి ఆలోచన చాలా గొప్ప నిర్ణయం. సాక్షి పత్రిక మీద ఓటింగ్ జరిపించి ఆ పత్రిక మీద చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాం.

...

(అప్పటికే వెల్‌లో, పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు " పట్టిసీమ ***చంద్రబాబు నాయుడు" అని నినాదాలు చేయసాగారు)

(అధికారపక్ష సభ్యులు శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః శ్రావణ్‌కుమార్ గారు.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్(తాడికొండ) ః అధ్యక్షా ధన్యవాదాలు. చాలా దురదృష్టకరం. పట్టిసీమ గురించి మాట్లాడుతున్నప్పుడు అవాస్తవాలు రాసిన పత్రికకు సంబంధించి ఒకే ఒక

*** Expunged as ordered by the Chair

విషయాన్ని ప్రస్తావిస్తాను. ఈ సభలో గౌరవ ప్రతిపక్ష నాయకుడుగారు మరియు కొంతమంది సభ్యులు చాలా అమర్యాదకరంగా మరియు ప్రవర్తనా నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు. స్వయంగా ప్రతిపక్షనాయకుడు యుద్ధానికి ఉసిగొలుపుతున్నట్లు చేతులాడిస్తూ, వారి సభ్యులను ఆలోచించనీయకుండా ముందుకు నెట్టి పంపించడం, ఒకరిద్దరు సభ్యులు ప్రతి అంశం మీద, ఎవరు మాట్లాడుతుంటే వాళ్లకి రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. కొంతమంది సభ్యులమీద మీరు సీరియస్‌గా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. లేకపోతే ఈ సభను తప్పుదోవ పట్టించి సభలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని కొనసాగించకుండా చేయాలనే లక్షణం కనబడుతోంది. ఏ సంప్రదాయం ప్రకారం స్పీకర్‌గారి మీదకి ఈ రకంగా సభ్యులను పంపించడం, మాట్లాడే ప్రతి అంశం మీద కూడా రన్నింగ్ కామెంటరీ చేయడం, ఏ మంత్రి సమాధానం చెబుతున్నారో ఆ మంత్రి మీద వ్యక్తిగతంగా కామెంట్స్ చేయడం ప్రతిపక్షసభ్యులకు అలవాటుగా మారింది. ఇది మంచి సంప్రదాయం కాదు. మీరు కఠినంగా వ్యవహరించాలి. అదీ కాకుండా Enforcement Directorate జప్తు చేసిన పేపరులో మంచి వార్తలు ఎలా వస్తాయి? సభాధ్యక్షులుగా మీరు సభ్యుల ప్రవర్తనా తీరును వీడియోలో చూసి, ఎవరు ఎలా ప్రవర్తిస్తున్నారో చూసి వాళ్ల మీద చర్యలు తీసుకోండి. అవసరమైతే నేను కూడా సంతకం పెట్టి ఆమోదం తెలపడానికి సిద్ధంగా ఉన్నాను. చాలామంది సభ్యులు మీ ఆలోచన ప్రకారం లేకుండా చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. (బెల్) ఈ ప్రవర్తనా విధానాన్ని మార్చుకోవాలని సోదర శాసన సభ్యులను కోరుతున్నాను.

(గౌరవ మంత్రి శ్రీ రావెల కిషోర్‌బాబు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః కిషోర్‌బాబు గారూ.

శ్రీ రావెల కిశోర్ బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, దొంగలు, దోపిడీదారులు, స్మగ్లర్‌లు, అవినీతిపరులు, సభలో ఉంటే ఈ సభ ఇలాగే ఉంటుంది. ఈ రాష్ట్రాన్ని దోచుకున్నటువంటి దోపిడీదారులు రైతుల వెన్నుముకను విరగ్గొట్టినది వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు, 14,000మంది రైతులు ఆత్మహత్యకి కారణమైనది వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు. లక్షలు, కోట్లు దోపిడి చేసిన వ్యక్తి జగన్మోహనరెడ్డి.

అంతేకాకుండా, ఈపీసీ రూల్స్ మార్చి జలయజ్ఞనాన్ని ధనయజ్ఞంగా మార్చి, మోసం చేసి, దగా చేసి, రైతులందరినీ నాశనం చేసి, 14,000 మంది రైతులను ఆత్మహత్యలకు గురిచేసిన వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, వారి రాజశేఖర్‌రెడ్డిగారి కుమారుడు ఇవాళ రాష్ట్రానికి సమాధానం చెప్పి, క్షమాపణ చెప్పాలి. పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోటి రహస్య ఒప్పందాలు కుదుర్చుకొని, సర్ ఆర్థర్ కాటన్ లాంటి మా ముఖ్యమంత్రి గారి మీద ఇన్ని అభాండాలు వేస్తున్నందుకు రాజశేఖర్ రెడ్డిగారి కుమారుడు జగన్మోహనరెడ్డి క్షమాపణ చెప్పాలి.

క్షమాపణ చెప్పకపోతే ఇవాళ వాళ్లు బయట తిరగడానికి వీలులేని పరిస్థితులు వస్తాయి. రైతులను మోసం చేసింది వీళ్లు కాదా అని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఆదర్శ రైతుల వ్యవస్థను తీసుకువచ్చి ఎక్స్‌టెన్షన్ విధానాన్ని రద్దు చేసి రైతులను దోపిడీ చేసి, దగా చేసి, నిలువు దోపిడీ చేసింది రాజశేఖర్ రెడ్డి గారి కుటుంబం.

(సభకు అంతరాయం)

అధ్యక్షా, రైతులకు 9గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, కనీసం 7గంటలు కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేసిన వాళ్లు ఈరోజు రైతుల గురించి మాట్లాడుతున్నారంటే ఇంతకంటే దారుణం మరొకటి లేదు. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు సర్ ఆర్థర్ కాటన్ లాగా రాయలసీమ మొత్తాన్ని సస్యశామలం చేస్తామంటుంటే, సాగునీరు, తాగునీరు ఇస్తామంటుంటే అడ్డుకుంటున్నటువంటి ప్రగతి నిరోధక శక్తులు వీళ్లు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన రెడ్డిగారూ.

(సభ అంతరాయం)

శ్రీ వై.ఎస్. జగన్మోహన రెడ్డిః అధ్యక్షా............

MR SPEAKER: One Minute please. Leader of the House, Sri Chandra Babu Naidu Garu.

MR SPEAKER: Please be seated. Let him speak first. Let him intervene. ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు దయచేసి కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

మీకు అది కూడా తెలియదా? ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే మీకు తెలియదా? Let him intervene. దయచేసి కూర్చోండి. మళ్లీ మాట్లాడుదురు. నేను మైకు ఇస్తాను. ముఖ్యమంత్రిగారికి ఇస్తున్నాను. దయచేసి కూర్చోండి.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు మా నాయకుడికి మైకు ఇస్తామని చెప్పారు కాబట్టి మైకు ఇవ్వండి అని గౌరవ సభాపతిని కోరసాగారు)

దయచేసి కూర్చోండి. మీ సభ్యులందరికి తెలుసు... Leader of the House మాట్లాడతానని అన్నప్పుడు, మాట్లాడనివ్వాలి కదా. ప్లీజ్. దయచేసి కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులు రూలింగ్ ఇవ్వాలని కోరారు)

The ruling is The Leader of the House gets priority. ఆయన మాట్లాడినప్పుడు మీరు కూర్చోవాలి.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

That is prerogative. దయచేసి కూర్చోండి. మీరు అర్థం చేసుకోవాలి.

(ప్రతిపక్ష సభ్యులు మాట్లాడటానికి అవకాశమిస్తామని చెప్పింది మీరే కదా అధ్యక్షా అని అన్నారు)

సభా నాయకుడు మాట్లాడిన తరువాత మీకు ఇస్తాను. ఆయన మాట్లాడినప్పుడు మీరు కూర్చోవాలి. ప్లీజ్ దయచేసి కూర్చోండి. సభా నాయకుడు మాట్లాడిన తరువాత మీ నాయకుడు మాట్లాడతారు. దయచేసి కూర్చోండి. సభా నాయకుడు మాట్లాడతానని చెప్పినపుడు ఆయనకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. Leader of the House is the first priority. You will get the second priority.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

(సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః ధూళిపాళ్ల నరేంద్రకుమార్.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్(పొన్నూరు)ః అధ్యక్షా, చాలా విచిత్రమైన పరిస్థితి. ప్రతిపక్ష సభ్యులు సభ మధ్యలోకి ఎందుకొచ్చారో తెలియదు. సభా నాయకుడు ఒకటి అడిగారు. సాక్షి పేపరుకు సంబంధించిన దాంట్లో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్టికల్ ఏదైతే వచ్చిందో, దాంట్లో వచ్చిన అంశాల గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రస్తావించే విధంగా చెప్పే ప్రయత్నం చేస్తే జగన్మోహన్‌రెడ్డి ఎందుకు ఉలిక్కి పడుతున్నాడు? సాక్షి పేపరు ఆయన పేపరు. ఈనాడు కాదు, ఆంధ్రజ్యోతి కాదు, ఆయన పేపర్లోనే ఆయన అవినీతి డబ్బుతో పెట్టిన పేపరు. ఆయన పేపర్లో వచ్చిన పోలవరం హక్కులకు సంబంధించి ఏదైతే రాశారో అది రాష్ట్ర ప్రయోజనాలకు ఏవిధంగా నష్టం కలిగిస్తుందో తెలియజేస్తాం. మీరు బయట పేపర్లలో ఒక

రకంగా చూస్తున్నారు. సభలో ఇక్కడ మొసలి కన్నీరు కారుస్తున్నారని చెబితే దానికి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు ఉలిక్కిపడుతున్నారు? ఎందుకు వారికి ఈ అసహనం అని అడుగుతున్నాను. అంటే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని భయపడుతున్నారా? మీ నిజస్వరూపం ప్రజలకు తెలుస్తుందనే భయంతో మీరు ఈ సభను ఆపే ప్రయత్నం చేయటం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను.

(వెల్‌లో, పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు " పట్టిసీమ *** చంద్రబాబు నాయుడు" అని నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి లాంటి దొంగల గురించి మాట్లాడితే జలయజ్ఞం పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్న రాజశేఖర్ రెడ్డి గురించి కూడా మాట్లాడాల్సి వుంటుంది.

(పోడియం చుట్టూ చేరివున్న వైఎస్సార్సీపీ సభ్యులు" పట్టి సీమ ***చంద్ర బాబు....." పట్టి సీమ *** చంద్ర బాబు......." అంటూ గట్టిగా పలుమార్లు నినాదాలు చేయసాగారు. అదే సందర్భంలో కొంతమంది వైఎస్సార్సీపీ సభ్యులు తమ చేతుల్లో వున్న కాగితాలను చించి సభలో విసిరివేశారు.)

మిస్టర్ స్పీకర్: I appeal to the members of the House, in the House during the business The Leader of the House have the priority. ఏ సభ్యుడైనా మాట్లాడుతున్న సందర్భంలో లీడర్ ఆఫ్ ది హౌస్ మధ్యలో లేచి మాట్లాడతానన్నప్పుడు లీడర్ ఆఫ్ ది హౌస్‌కి ప్రయారిటీ వుంటుంది. వారు మాట్లాడుతున్నప్పుడు అందరూ దయచేసి కూర్చొని వినాలి. హౌస్ ఆర్డర్‌లోకి రావటానికి సభ్యులందరూ సహకరించాలి. అందరూ దయచేసి కూర్చోండి...... ప్లీజ్..... అందరూ దయచేసి కూర్చోండి.....

(పోడియం చుట్టుముట్టివున్న వైఎస్సార్సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు......)

MR.SPEAKER: Now, the House is adjourned for 15 Minutes.

( The House then adjourned at 12.52 PM for 15 Minutes.)

...

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

**(విరామానంతరం సభ మ.1.32 గం.లకు తిరిగి సమావేశమైనది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, రెండు నదులు జీవనదులు కాదని ఇంతకు ముందు చెప్పాం.

(ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు అవకాశమివ్వాలని అధ్యక్షస్థానాన్ని కోరారు.)

MR.SPEAKER: Chief Whip garu, what do you want to say?

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం)ః అధ్యక్షా, ఈ రోజు గౌరవ ప్రతిపక్ష నాయకులు బాధ్యతారహితంగా తన సొంత పత్రికలో తెలుగువారి ప్రయోజనాలు దెబ్బతినే విధంగా జిల్లాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ భవిష్యత్తులో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల మధ్య వైషమ్యాలు పెరిగే విధంగా మాట్లాడుతున్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరి సభకు అంతరాయం కలిగించసాగారు)

ఆ రోజు వారి తండ్రి రాజశేఖరరెడ్డిగారు రాజకీయ స్వార్థంతో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టి తెలంగాణ ప్రజాప్రతినిధులతో ప్రత్యేకంగా ఫ్రంట్ పెట్టించి ఈ రాష్ట్ర విభజనకు కారకులయ్యారు. వారివలన ఇపుడు చాలా నష్టం జరిగినది. ఇంకా వీరి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగు ప్రజల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారు. ఇలా చేయడం మంచి పద్ధతి కాదు. జగన్మోహన్‌రెడ్డిగారు ముందు తెలుగుజాతికి క్షమాణలు చెప్పాలి. భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు వార్తలు సాక్షి పత్రికలో రావని క్షమాపణలు చెప్పిన తరవాతే మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నాను.

(పట్టిసీమ దొంగ చంద్రబాబు అంటూ పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డిగారు సభను ఈ విధంగా అడ్డుకొని ప్రజాసమస్యలపై సభలో చర్చించకుండా సభను

నడవనీయకుండా అప్రజాస్వామికంగా అడ్డుకోవడం దురదృష్టకరం. జగన్మోహన్‌రెడ్డి గారి, వారి తండ్రి రాజశేఖరరెడ్డి గారితోబాటు వారి కుటుంబ కల్చరే ఇది. వైఎస్ కుటుంబ కల్చరే ఇది. తోటలు నరికించినా, ఆ ప్రాంతంలో దాడులు చేసినా, రౌడీయిజం చేసినా కారకులు వారే. ఆ కల్చర్‌ను ఈ సభలో కూడా ప్రదర్శిస్తున్నారు. అవాస్తవాలను, అసత్యాలను విషపూరితమైన వార్తలను వారి అవినీతితో స్థాపించిన సాక్షి పత్రికద్వారా, సాక్షి ఛానల్ ద్వారా వారు విషం చిమ్మడం తప్ప వారికి గానీ, వారి పార్టీకి గానీ రెండో ఆలోచన లేదు. గత ముప్పై అయిదు సంవత్సరాలుగా మచ్చలేని నాయకుడు మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారని ఆ పార్టీ నాయకులకు, ఆ పత్రిక యాజమాన్యానికి తెలియజేస్తున్నాను.

(పట్టిసీమ దొంగ చంద్రబాబు అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

సభా నాయకుడుగా ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు కాబట్టి శాసనసభ్యులందరూ కూర్చుంటే బాగుంటుందని మీరు కోరితే సభా నాయకుడు ఏమి మాట్లాడతారంటూ ఎద్దేవా చేయటం ఎంత వరకు సబబు? సభా నాయకుడు మాట్లాడేటప్పుడు కూర్చుని వినాలన్న సాంప్రదాయాన్ని గౌరవించడం ఆ పార్టీ శాసనసభ్యులకు చేత కావడం లేదు. ప్రతిపక్ష నాయకుడు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. సభా నాయకుడు మాట్లాడిన తరవాత వారికి ఏమైనా ఆక్షేపణ ఉంటే మాట్లాడాలి.

( పోడియం వద్ద వున్న వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం)

గౌరవసభ్యులకు ఒకటి మనవిచేస్తున్నాను. మచ్చలేని నాయకుడు మా నాయకుడు. 12 కేసులలో తొలి ముద్దాయి జగన్మోహన్‌రెడ్డిగారు. అంటువంటి ప్రతిపక్ష నాయకుడి కింద ఉన్న శాసనసభ్యులు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. సభా సంప్రదాయాలను గౌరవించాలి. సభను ఈ విధంగా ప్రతి నిమిషం, ప్రతి క్షణం అడ్డుకోవడం సభా సంప్రదాయం కాదు.

(అంతరాయం కొనసాగింపు)

సభలో ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

**(The House then adjourned at 1.38 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 18th March, 2015.)**